

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 17, జూలై 2024 | 16 పేజీలు


# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**పి.శ్రీజ, అడిషనల్ కలెక్టర్**
**స్థానిక సంస్థలు**



2 లో..

*ములుగు జిల్లా, ప్రభాతవార్త :*


ములుగు జిల్లాలో ములుగు మండల కేంద్రం మొదలుకొని జిల్లాలోని పలు గ్రామ పంచాయితీలలో పడకేసిన పారిశుద్యం పై వార్తా దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు అధికారులలో కదలిక మొదలైంది. పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై ఎం.పీడీవోలు, ఎంపీఓలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంటులతో

# గంజాయి రవాణాకు ఖాకీల కళ్లెం

16 పేజీలో

**అనుమానాస్పద వ్యక్తులపై నిఘా**

**వెంకటాపురం పోలీసులకు చిక్కిన విక్రయ ముఠా**








*ములుగు క్రైమ్, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలో రోజు రోజుకి ముఠా ఆగడాలు హెచ్చు మీరుతున్నాయి. అనతి కాలలోనే అక్రమంగా డబ్బు సంపాదించవచ్చు అనే దురాశతో కొందరు యువకులు ఈ ముఠా చేతులో కీలుబొమ్మగా మారి తమ బంగారు భవిష్యత్తునుబలి చేసుకుంటున్నారు. గంజాయికి యువకులు, విద్యార్థులతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా బానిసలవుతున్నారు. దేశ భవిష్యత్తుకు పునాది వేయాల్సిన వారు గంజాయి మైకంలో తేలిపోతున్నారు. ఒక్కసారి గంజాయి దమ్ము లాగినవారు వాటిని వదేలేకపోతున్నారు. గంజాయిని కాల్చి, పీల్చి అనారోగ్యం బారినపడుతున్నారు. బంగారు భవి ష్యత్‌ను బలి చేసుకుంటున్నారు. అదే సమయంలో గంజాయి వ్యాపారం మాత్రం మూడు దమ్ములు ఆరు కిక్కులుగా సాగుతోంది. వీరిని లక్ష్యంగా చేసుకొని కొందరు అమాయక యువతపై వల విసురుతున్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను పోలీస్ యంత్రాంగం ఎక్కడిక్కడ కట్టడి చేస్తున్నా అంతర్ రాష్ట్ర సరి హద్దులు దాటి గుట్టుచప్పుడు కాకుండా కొన్ని ముఠాలు గంజాయిని జిల్లాకు తెస్తున్నాయి. మత్తుకు బాని సలయి పెడదోవ పడుతున్న బాధితులకు పోలీస్ యంత్రాంగం కౌన్సిలింగ్ నిర్వ హిస్తున్నారు. ఈ కోవలోనే గంజాయి విక్రయించే ముఠాను వెంకటాపురం పోలీస్ అధికారులు, సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. ది. 15.07.2024 సాయంత్రం 3.45 ని॥లకు ఉన్నత అధికారుల ఆదేశాలతో వెంకటాపురం మండలంలోని చొక్కాల గ్రామ సమీపంలో పాలెం ప్రాజెక్ట్ వెళ్లే వారికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరు కున్నారు. అనుమానాస్పదంగా అక్కడ తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవు ప్రయత్నం

# అడవిలో ఆటవిడుపు

వివరాలు 2 లో..



**ఆహ్లాదం..ఆనందం**

**ఆకట్టుకుంటున్న జలపాతం**

**సందర్శకులకు ప్రత్యేక సౌకర్యాలు**

**ఎకోటూరిజం ఆధ్వర్యంలో నిర్వహణ**

*గూడూరు, ప్రభాతవార్త*

అదొక అందాల జలపాతం. తన సోయగాలతో సందర్శకులను ఆకట్టుకుంటోంది. సహజమైన ప్రకృతి అందాల నడుమ పాల నురుగులాగా జాలువారే జలపాతం అందాలను చూసి మురిసిపోని వారుండరంటే అతిశయోక్తి కాదు. దట్టమైన అటవీప్రాంతలో ఉన్న ఈ జలపాతం ఇటీవలి రెండు దశాబ్దాల కాలంలోనే బహుళ ప్రాచుర్యంలోకి వచ్చింది. సందర్శకుల తాకిడి క్రమంగా పెరుగుతున్న క్రమంలో అక్కడ సౌకర్యాల ఏర్పాటు దిశగా అటవీశాఖ ధృష్టి సారించింది. సందర్శకులకు కనువిందు చేసే ఈ ప్రాంతం మండలంలోని సీతానాగారం శివారు కొమ్ముల వంచ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉంది.



భీముని పాదం జలపాతం పేరుతో పిలుచుకునే ఈ జలపాతం గురించి చుట్టూ ఉన్న జిల్లాల వారికి దాదాపుగా అందరికీ తెలిసి పోయింది. సెలవు దినాల్లో, వర్షా కాలంలో ఉధృతంగా జలపాతం దుమికి పడే సమయంలో పెద్ద సంఖ్యలో సందర్శకులు రావడం, పొద్దంతా అక్కడ ఆనందోత్సాహాల మధ్య గడపడం చేస్తుంటారు. దాదాపు 40

# వర్ధన్నపేటలో నామినేట్ పోస్టులకు డిమాండ్ ఎక్కువే..

**పైసల కోసమే సాగదీసుడా?**



9 పేజీలో

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజక వర్గంలో నామినేట్ పోస్టులకు డిమాండ్ ధర ఎక్కువే అని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగు తున్నది. పైసల కోసమే వాయి దాలు వేస్తున్నట్లు చర్చలు జరుగు తున్నాయి. నియోజక వర్గంలోని ఎను మాముల మార్కెట్ చైర్మన్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నామినేట్ పోస్టుల భర్తీకి ఆలస్యం జరగడానికి డిమాండ్‌తో పాటు డబ్బులు చెల్లించు కోవాల్సిన పరిస్థితులు ఉన్నట్టు తెలుస్తుంది. వర్ధన్నపేట మండ లం ఇల్లంద గ్రామ



# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

## మొదటి పేజి తరువాయి

ములుగు జిల్లాలో ములుగు మండల కేంద్రం మొదలుకొని జిల్లాలోని పలు గ్రామ పంచాయితీలలో పడకేసిన పారిశుద్యం పై వార్తా దినపత్రికలో వచ్చిన వరుస కథనాలకు అధికారులలో కదలిక మొదలైంది. పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై ఎం.పీడీవోలు, ఎంపీఓలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంటులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ పలు అంశాపై అధికారులతో సమీక్షించారు. వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని పారిశుద్ధ నిర్వహణను అత్యధిక ప్రాధాన్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. ఈ సందర్భంగా పి.శ్రీజ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి రోజు రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, రోడ్లపై ప్లాస్టిక్ కనిపించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం వార్డ్ అధికారులు, సానిటేషన్ సూపర్ వైపర్‌లు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ చేసేలా పర్యవేక్షించాలని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ఉంటే ఎక్కువ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటాయని అన్నారు. జిల్లాలో పారిశుద్ధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగటం లేదని అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటం గమనించామని అన్నారు. గ్రామాలలో ఫాగింగ్ రెగ్యులర్‌గా చేయాలని వర్షం పడిన తర్వాత నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు. నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి సీజనల్ వ్యాధుల భారిన పడతారనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పంచాయితీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లతో సమన్వయం చేసుకొని ప్రజలకు పారిశుధ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా



వ్యాప్తంగా గ్రామాలలో నీరు నిల్వ అధికంగా ఉండే పల్లె రబుల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్‌లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వంట చేసే ప్రాంతాలలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని మండల పంచాయితీ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో పంచాయితీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7 గంటలకు పర్యటిస్తూ డ్రై డే నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్లాస్టిక్, చెత్త అధికంగా ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న డ్రెయిన్‌లను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ పంచాయితీ కార్యదర్శులను సూచించారు. జిల్లాలో ఉన్న ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపీడీ వెంకటనారాయణ, ఎంపిడీవోలు ఎంపీఓలు, పంచాయితీ సెక్రెటరీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### -ఎక్సైజ్ సీఐ తాతాజీ

*పరకాల, జులై 16, ప్రభాతవార్త*

మత్తు పదార్థాల బారినుండి జీవితాలను నాశనం చేసుకోరాదని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక ఎస్వి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గంజాయి,మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు.డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు దర్భరం అయ్యాయని,వ్యసనాలకు బానిసలుగా కారాదన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విషయం తెలిసిన తక్షనమే సమాచారం ఇస్తే తప్పక చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపెట్టుకుని క్రమశిక్షణతో చదువుకుంటూ కళాశాలకు మంచిపేరు తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలోఎక్సైజ్ ఎస్సై జ్యోతి, సులోచన, కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస చారి, ఎక్సైజ్ సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అడవిలో ఆటవిడుపు

## మొదటి పేజి తరువాయి

అడుగుల ఎత్తు నుండి జాలువారే ఈ జలపాతం అందాలు చిన్న పిల్లల దగ్గరి నుండి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటోంది. అయితే జలపాతం పై దిక్కున ఉన్న కాలువ ఆధారంగా ఈ నీరు జాలువారుతుంది. వర్షాకాలంలో మాత్రం ఉధృతంగా ఎగిసిపడే ఈ జలపాతం ఆ తర్వాత క్రమంగా దాని ఉరవడి తగ్గిపోతుంది. యేడాదిలో నాలుగు మాసాల పాటు సందర్శకుల తాకిడి మాత్రం ఎక్కువగా ఉంటుంది. ఈ సారి భారీ వర్షాలు లేని కారణంగా జలపాతం మామూలుగానే జాలువారుతున్నప్పటికీ సందర్శకుల రద్దీ మాత్రం పెరుగుతున్నది. జలపాతం వద్దకు చేరుకోవడానికి నర్సంపేట-మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఉన్న మండలంలోని భూపతిపేట గ్రామం నుండి, ఇటు గూడూరు మండల కేంద్రం నుండి రెండు వైపులా రోడ్డు రవాణా సౌకర్యం ఉంది. ఇదిలా ఉండగా జలపాతం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా అక్కడి పరిసర ప్రాంతాల్లో సందర్శకులు మధ్యపానం సేవించకుండా ఆంక్షలు విధించారు.

**రూ.54 లక్షలతో సౌకర్యాలు....**

రిజర్వ్‌ఫారెస్టు ఏరియాలో, వన్యప్రాణి విభాగం పరిధిలో ఉన్న ఈ భీముని పాదం అటవీ ప్రాంతంలో సందర్శకుల తాకిడి వల్ల భవిశ్యత్తులో ఎలాంటి నష్టాలు ఉండొద్దన్న ఆలోచనతో ముందుగానే మేల్కొన్న అటవీ



శాఖ పలు చర్యలు చేపట్టింది. పదేళ్ల క్రితమే భీమునిపాదం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేయాలన్న లక్ష్యంతో అప్పటి ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న ఈ ప్రాంతానికి చెందిన కొందరు నాయకులు ఓ ప్రైవేటు సంస్థ వారితో సర్వే చేయించారు. ఈ విషయం గమనించిన అటవీశాఖ ప్రైవేటు వ్యక్తులకు ఆ అవకాశం ఇవ్వొద్దన్న ఆలోచనతో ఆ శాఖ ఉన్నతాధికారులు పలువురు భీమునిపాదం ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల గురించి సమీక్షించారు. ఆ తర్వాత స్థానిక అటవీ అధికారులు రూ.2.80 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించారు. ఈ క్రమంలో గత సంవత్సరం గూడూరు అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో పలు నిర్మాణ పనులు చేపట్టారు. భీమునిపాదం జలపాతం వద్దకు వెళ్లే దారిలో ఆకర్షణీయంగా ఆర్చీ ఏర్పాటు చేసారు. జలపాతం సమీపంలో సందర్శకుల సౌకర్యం కొరకు మూడు షెడ్లు, టాయిలెట్లు నిర్మించారు. కనువిందు చేసే జలపాతాన్ని సందర్శకులు కనుల నిండా తిలకించేందుకు ఒక పగోడ (వాచ్ టవర్) కూడా నిర్మించారు.



మంచినీటి సౌకర్యం కొరకు నల్లాలు కూడా ఏర్పాటు చేసినప్పటికీ వాటిని వినియోగంలోకి తెచ్చే దిశగా కొన్ని పనులు మిగిలి ఉన్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు రూ.54 లక్షలు ఈ పనుల కోసం వెచ్చించిన అధికారులు భవిష్యత్తులో మరిన్ని పనులు చేపట్టే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది. ముందుగా అందజేసిన ప్రణాళిక ప్రకారం జలపాతం ప్రాంతలో సందర్శకుల వినోదం కొరకు ఒక బట్టర్‌ఫ్లై పార్క్, చిన్న పిల్లల కోసం ఒక స్విమ్మింగ్ పూల్, జలపాతం పైభాగాన కూడా ఒక వాచ్‌టవర్ నిర్మాణం, సందర్శకులు కూర్చొని సెద దీరేందుకు కుర్చీలు, బెంచీల ఏర్పాటు తదితరాల దిశగా ధృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. అయితే చేసిన పనుల బిల్లుల చెల్లింపులో చోటు చేసుకుంటున్న జాప్యం కారణంగా ఈ పనులు చేపట్టేందుకు స్థానిక అటవీ అధికారులు కొంత వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తున్నది.

**ఎకో డెవలప్‌మెంట్ కమిటీ ద్వారా నిర్వహణ....**

భీమునిపాదం జలపాతం వద్ద సందర్శకుల సౌకర్యం కొరకు పెద్ద మొత్తంలో వెచ్చించిన అటవీశాఖ నిర్వహణ దిశగా కూడా అడుగులు వేసింది. ఈ మేరకు ఎకో డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసి నిర్వహణ భాధ్యతను వారికి అప్పగించింది. ఇందులో అదే గ్రామానికి చెందిన వ్యక్తులు చైర్మన్, వైస్ చైర్మన్‌గా, బీట్ అధికారి పర్యవేక్షకుడుగా నియ మించారు. జలపాతం వద్దకు వచ్చే సందర్శకుల నుండి రుసుము రూపంలో వసూలు చేసే మొత్తాన్ని నిర్వహణ వ్యయం కొరకు ఎడిసి ఆధ్వర్యంలో వెచ్చిస్తున్నారు. అక్కడ పనుల నిర్వహణ కొరకు ఆరుగురు వాచర్స్‌ను నియమించి ఎడిసి ద్వారానే వారికి వేతనాలు చెల్లిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం తర్వాత నాలుగు మాసాల పాటు సందర్శకుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో



ఆశించిన ఆదాయం సమకూరుతున్నట్లు తెలిసింది. సందర్శకలుకు ఒక్కొక్కరికి రూ.40 చొప్పున రుసుము వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ఆర్చీ లోపలికి జలపాతం సమీపం వద్దకు వాహనాలను అనుమతించేందుకు కూడా రుసుము వసూలు చేస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ.20, త్రీ వీలర్స్‌కు రూ.50, ఫోర్ వీలర్స్‌కు రూ.100, సిక్స్ వీలర్స్‌కి రూ.200ల చొప్పున నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ప్రాంతానికి రెండు వైపుల నుండి వచ్చే దారులు మాత్రం అధ్వాన్నంగా తయారవడంతో సందర్శకులు తమ వాహనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఆర్చీ నుండి జలపాతం వరకు కూడా ఉన్న కంకర రోడ్డును బిటి రోడ్డుగా అభివృద్ధి చేయడంతో పాటు రోడ్ల మరమ్మతుల దిశగా కూడా అటవీశాఖ చర్యలు చేపట్టాలని సందర్శకులు కోరుతున్నారు.

**దేవతలకు మొక్కులు....**

భీమునిపాద జలపాతం వద్ద ఉన్న దేవతల విగ్రహాలకు కూడా సందర్శకులు పూజలు నిర్వహిస్తారు. సమీపంలోని కొమ్ములవంచ గ్రామ రైతు కుటుంబాలు కూడా ప్రతి సంవత్సరం తొలకరి ఆరంభంలో మృగశిర కార్తె ప్రవేశించిన మొదటి బుధవారం రోజు, మహాశివరాత్రి, కార్తికపౌర్ణమి పర్వ దినాల్లో ఇక్కడ కొలువుదీరి ఉన్న దేవతలు శివుడు, పాపమ్మ, నాగదేవతలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజనాలు చేస్తారు. సందర్శకులు కూడా జలపాతం వద్ద స్నానాలు చేసిన అనంతరం దేవతలకు మొక్కుకోవడం ఆనవాయితిగా వస్తున్నది.



# డైనింగ్‌హాల్ లేక విద్యార్థుల గోస

## ఆరు బయటే అందరి భోజనాలు

*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*



ఇదేదో పెళ్లి బంతిలో భోజనాలు అనుకునేరు...అలా అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్టే...డైనింగ్‌హాల్ సౌకర్యం లేక హాస్టల్ విద్యార్థులు ఆరుబయటే భోజనాలు చేస్తున్న దృశ్యమిది. మండలంలోని సీతానాగారం గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమోన్నతపాఠశాలలో నెలకొని ఉన్న పరిస్థితి ఇది. ఈ ఆశ్రమోన్నత పాఠశాలలో 3 నుండి 10వ తరగతి వరకు 410 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరంతా మండల, మండలేతర ప్రాంతాలకు చెందిన గిరిజన విద్యార్థులు. అయితే వసతిగృహ నిర్వహణకు సంబంధించి డైనింగ్‌హాల్స్ అందుబాటులో లేకపోవడంతో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో ఆరుబయటే భోజనాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భవన సముదాయం తరగతి గదులు, డార్మెటరీ హాల్స్ కే సరిపోతున్నాయి. విద్యార్థులు భోజనాలు చేయడానికి ప్రత్యేకంగా డైనింగ్‌హాల్స్ అందుబాటులో లేవు. మూడు రోజుల క్రితం జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుసేన్‌నాయక్ ఈ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సమయంలోనే ఇలా విద్యార్థులు ఆరుబయట భోజనం చేయడం ఆయనను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆశ్రమపాఠశాల హెచ్‌ఎంతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్న హుసేన్‌నాయక్ వెంటనే గిరిజన సంక్షేమశాఖ కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఆశ్రమ పాఠశాలలో నెలకొని ఉన్న ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ వ్యవహారాన్ని అధికారులు ఇంతవరకే వదిలేయకుండా సీతానాగారం ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో డైనింగ్ హాల్స్ నిర్మాణాలకు సత్వర చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ....

మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త కొట్టెం సమ్మయ్య రెండు రోజుల క్రితం మృతి చెందగా ఎమ్మెల్యే మురళీనాయక్ మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, నాయకులు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, ఎం ప్రధీప్‌పెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి మరిన్ని నిధులు

## ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*



మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి ఐటిడిఎ ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులకు కృషి చేయడం జరుగుతుందని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎస్టీ సామూజిక లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి సందర్భంగా స్థానిక తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 28 మంది లబ్దిదారులకు రూ.28.03 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణి చేసారు. ఆయన ఈ సభలో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మండలంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్, ఐటిడిఎ నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఇంకా రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం సమీపంలోని జాతీయరహదారిని కలుపుతూ అప్పరాజుపల్లి, గోవిందాపురం గ్రామాల మీదుగా కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.18 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ కొనసాగుతున్నదని, త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఆర్టీసి బస్సులు నడిచిన మండలంలోని గ్రామాలకు మళ్లీ బస్సుల రాకపోకలు పునరుద్ధరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల మహిళలు ఉచిత ప్రయాణ లబ్దిని పొందాల్సి ఉందన్నారు. గూడూరు నుండి లైన్‌తండా మీదుగా భీమునిపాదం వరకు కూడా త్వరలో బస్సు సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. బస్సు సర్వీసుల పునరుద్ధరణ కొరకు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ధృష్టికి తీసుకుపోగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ చెక్కుల పంపిణి కార్యక్రమంలో నెక్కొండ ఎఎంసి వైస్‌చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, తహసిల్దార్ స్వేత, డిటి కోమల, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ చంద్రమోహన్, కళ్యాణలక్ష్మి లబ్దిదారుల గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రునిచెరువుకు పాకాలవాగు నీరు మళ్లించాలి

## ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన రైతులు

*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*

గూడూరు ఉమ్మడి పంచాయతి పరిధిలోని చంద్రునిచెరువులోకి పాకాల వాగు నీటిని మళ్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆ చెరువు ఆయకట్టు దారులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం గూడూరు మండల పర్యటనకు విచ్చేసిన మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వారు వినతిపత్రం అందజేసారు. చంద్రుని చెరువు నిండి అలుగు పోస్తే ఆ నీరు సమీప చెరువులు, కుంటల్లోకి చేరి జలకళ వస్తుందని, ఇవే కాకుండా మచ్చర్ల, దామరవంచ గ్రామాల చెరువుల్లోకి కూడా ఈ నీరు చేరుతుందని అన్నారు. అయితే చంద్రుని చెరువు నిండడానికి ఇప్పటి వరకు వర్షాలపై ఆధారపడడమే తప్ప ఎలాంటి వనరులు లేవన్నారు. గూడూరు, బ్రాహ్మణపల్లి, మచ్చర్ల, దామరవంచ రైతుల ప్రయోజనాన్ని ధృష్టిలో ఉంచుకొని గూడూరు పక్క నుండే ప్రవహిస్తున్న పాకాల వాగు నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా చంద్రునిచెరువులోకి నీరు మళ్లించాలని రైతులు విజ్ఞప్తి చేసారు. దీని వల్ల వేలాది మంది ఆయకట్టు రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. పాకాలవాగుపై ఇప్పటికే డ్యాం నిర్మాణం జరిగి ఉన్నందున కేవలం పైపులు వేసి మోటార్లు బిగిస్తే సరిపోతుందని, ఇరిగేషన్ శాఖ ద్వారా ఈ పనులు మంజూరు చేయించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిజంగా రైతులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరుతుందంటే ఆ దిశగా చర్యలు చేపడతామని, రైతులు కూడా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను కలిసి మాట్లాడాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.






# తెరుచుకున్న ఆధార్ సెంటర్

## 'వార్త' ప్రభావం


*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*



గూడూరులోని తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో తాళం పడి ఉన్న ఆధార్ సెంటర్ మంగళవారం తెరుచుకుంది. ఈ ఆధార్ కేంద్రం వారం రోజులుగా మూసి ఉంటున్న పరిస్థితిపై 'ఆదార్ కేంద్రానికి తాళం' అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో మంగళవారం కథనం ప్రచురితమైంది. దీంతో ఆధార్ కేంద్ర నిర్వాహకుడు మంగళవారం సెంటర్‌ను తెరిచి సేవలను ప్రారంభించారు. ఆధార్ కేంద్రానికి చెందిన కంప్యూటర్ చెడిపోయిన కారణంగా ఇన్ని రోజులు ఈ కేంద్రం ద్వారా సేవలు నిలిపివేసారు. ఈ విషయంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో 'వార్త' కథనాన్ని ప్రచురించింది. కంప్యూటర్ (ల్యాప్‌టాప్) మరమ్మతులు చేయించి తిరిగి ఆధార్ సేవలు ప్రారంభించినట్లు నిర్వాహకుడు ప్రభాతవార్తకు తెలిపారు.

# మురుగు కాలువలను శుభ్రం చేసుకోవాలి

*గూడూరు, జూలై 16, ప్రభాతవార్త*



డెంగీ, మలేరియా కారక దోమల నివారణకు గ్రామాలలో సైడ్‌డ్రెయిన్స్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మండలంలోని తీగలవేణి వైద్యాధికారి వోర రాంబాబు కోరారు. మండలంలోని మదనాపురం గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణ అవగాహనలో భాగంగా మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో గ్రామానికి చెందిన 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరంతో భాధపడుతున్న ఇద్దరిని గుర్తించి మందులు పంపిణి చేసారు. అనంతరం గ్రామంలో పర్యటించి డెంగీ, మలేరియా, సీజనల్ వ్యాధుల బారిన పడుకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా సాధారణ కాన్పుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షానుబేగం, ఆర్ రమేష్, హెచ్‌ఎ కె వెంకటేశ్వర్లు, ఎఎన్‌ఎంలు లిల్లీపుష్ప, రాజ్యలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు

*కేసముద్రం, జూలై 16, ప్రభాతవార్త*

కేసముద్రంకు చెందిన జిలకర నాగరాజు హత్య కేసులో నిందితుడైన అదే గ్రామానికి చెందిన వల్లందాస్ నగేష్‌ను మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచినట్లు మహబూబాబాద్‌రూరల్ సిఐ సర్వయ్య తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరులకు ఈ వివరాలను వెల్లడించారు. హతుడు జిలకర నాగరాజు, వల్లందాసు నగేష్‌ల మధ్య గత కొంతకాలంగా వ్యక్తిగత విభేధాలు ఉన్నాయని, ఈనేపథ్యంలో వీరిద్దరి మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో నగేష్ కోపంతో నాగరాజు తలపై కర్రతో కొట్టి గొంతు నులిమి హత్య చేసాడని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. సమావేశంలో ఎస్‌ఐ వంశీధర్ పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి

**-ముదిరాజ్‌లను బిసి-డి నుండి బిసి-'ఏ'లో మార్చడం జరగాలి**

**-ముదిరాజ్‌లకు సబ్సీడితో సంక్షేమ పథకాలు చేపట్టాలి..**

**-ముదిరాజ్ మహసభ రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్**

**-కాటారంలో ర్యాలీ..**

**తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేత**



*కాటారం, జూలై 16, ప్రభాతవార్త*

ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని ముదిరాజ్ మహసభ రాష్ట్ర కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, కులస్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాటారం తహశీల్దార్ నాగరాజుకు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభ గల ముదిరాజ్‌లు అనేక ఏండ్లుగా సమాజంలో అన్ని రంగాలలో వెనుకబడి పోయారన్నారు. అభయహస్తంలో పేర్కొన్న ప్రకారం జీఓ15 19.02.2009లో ముదిరాజ్‌లను బిసి–డి నుండి బిసి–'ఏ'లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బీసీ–'ఏ' లోకి మార్చడం జరగాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో–ఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసి ప్రకటించినందున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. దానికి సంఖ్యాపరంగా కూడా అలోచించి ప్రతి సంవత్సరానికి గాను రూ.1,000కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. జీఓ 98, 74, 4, 6ల ప్రకారం చెరువు కుంటలపై, మత్స్య సంపదపై తెనుగు/ముత్తరాశి/ముదిరాజ్, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమై ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి 1000కోట్ల నిధులు మంజూరు చేసి 75% సబ్సీడితో సంక్షేమ పథకాలు చేపట్టాలని, 'తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు'ను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని అన్నారు. అందుకు గాను ఒక ముదిరాజ్‌ను మాత్రమే ఛైర్మన్‌గా నియమించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ రంగంలో ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, తెలంగాణ శాసన మండలిలో 3స్థానాలు, రాజ్యసభలో ఒకస్థానం, దాదాపు 10కార్పోరేషన్‌లలో ముదిరాజ్‌లను ఛైర్మన్‌లుగా నియమించాలన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టాలన్నారు. దానికి సమానమైన నగదు సొసైటీలను అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య, కాటారం మండల అధ్యక్షులు ఓలపు రాజబాపు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు జోడు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి నాయిని శ్రీనివాస్, చాద కిష్టస్వామి, జిల్లా ముఖ్య సలహాదారులు చెలుకల ఫణీ, నాయకులు జోడు సత్యం, రాజయ్య, ఓలపు శ్రీనివాస్, అట్టెం రాజు, సిరిసిల్ల నరేష్, ప్రసాద్, సుమన్, తూటి మనోహర్, నాయిని మధునక్క, సీలం సరోజన, రాకేష్, బొంతల సంతోష్, జియ్యరి మల్లయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా రాజ్ కుమార్

*మల్హర్‌రావు, జూలై 16, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన బండ రాజ్ కుమార్‌ను మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ స్టేట్ కన్వీనర్ చింతపండు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండ రాజ్ కుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల మున్నూర్ కాపు సంఘం అధ్యక్ష పదవి ఇచ్చినందుకు బండి సంజయ్ పటేల్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా మున్నూర్ కాపు ఐక్యత కోసం మరియు మన ఆశయాల కోసం తప్పకుండా నా వంతు కృషి చేస్తాను అని రాజ్ కుమార్ అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యం

**-బాధితురాలి కొడుకు ఆవేదన**

*భూపాలపల్లి రూరల్, జూలై 16, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన సాగీ స్వరూప ఈనెల 10వ తేదిన తీవ్ర గాయాలై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది అడ్మిట్ చేసుకొని నాలుగు రోజులు హాస్పిటల్లో ఉంచుకుంటూ ఇంట్లో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని పేషెంట్ ఆవేదన పట్టించుకోకుండానే డిశ్చార్జ్ చేశారని ట్రీట్మెంట్లో అలసత్వం ప్రదర్శించడంతో మా తల్లి గారికి సీరియస్ కండిషన్ అవడంతో వెంటనే వరంగల్ లోని ప్రవేట్ హాస్పిటల్‌కి తరలించామని అక్కడ ప్రవేట్ హాస్పిటల్‌కి తరలించామని అక్కడ స్కానింగ్ చేసిన డాక్టర్లు వచ్చిన మెడికల్ రిపోర్ట్ ప్రకారం నాలుగు పక్కల బొక్కలు విరిగి బ్లడ్ బీడింగ్ అవుతూ ఇన్ఫెక్షన్ అవుతుందని పేషెంట్ కండిషన్ ఇంత సీరియస్గా ఉందని ఎందుకు ఆస్పటల్‌లో చూపించలేదని మాపై డాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారని బాధితురాలు కొడుకు అరవింద్ తెలిపారు. అతను మట్లాడుతూ వంద పడకల హాస్పిటల్‌లో మా అమ్మ బెడ్‌పై పడుకోలేకపోతుందని తలనొప్పి లేస్తుందని డాక్టర్లకు తెలిపినప్పటికి పట్టించుకోలేదని ఆ విషయమై సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ గారికి తెలియజేసిన ఫలితం లేకుండా పోయిందని...వంద పడకల హాస్పిటల్ మా తల్లికి డాక్టర్లు ట్రీట్మెంట్ చేస్తున్నట్లు నటించారని బాధితురాలు కొడుకు అరవింద్ ఆరోపించారు. పేద ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి డాక్టర్లపై జిల్లా కలెక్టర్, భూపాలపల్లి శాసన సభ్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని బాధితురాలు కొడుకు అరవింద్ డిమాండ్ చేశారు.

## ఎల్‌బి నగర్లో అమ్మ మాట అంగన్వాడి బాట

*భూపాలపల్లి రూరల్, జూలై 16, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్బీనగర్ 18వ వార్డులో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా వార్డు కౌన్సిల్ శిరీష హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పిల్లల తల్లులు రెండున్నర సంవత్సరాలు ఉన్న పిల్లల తల్లులకు అంగన్వాడిలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ఆటపాటలు విద్య గురించి తల్లులకు ర్యాలీలో వివరించారు. అంగన్వాడీ టీచర్ సునీత, అంగన్వాడి ఆయాలు, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

## పంతం నెగ్గించుకున్న కాంగ్రెస్

**-సొసైటీ ఛైర్మన్ పదవి కైవసం**

**-ఛైర్మన్‌గా ఇప్ప మొండయ్య**

*మల్హర్‌రావు, జూలై 16, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పదవి ఎట్టకేలకు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. సోమవారం నిర్వహించిన ఛైర్మన్ ఎన్నికల్లో ఇప్ప మొండయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. దీంతో మొదటి నుంచి ఛైర్మన్ పదవిపై ఆశలు పెంచుకున్న కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు ఛైర్మన్ పదవి కైవసం చేసుకుంది. దీంతో మండల కేంద్రమైన తాడిచర్ల ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నాయకులు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లో అప్పటి ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన అది నెగ్గకపోవడంతో ఒకింత నిరాశకు లోనైన కాంగ్రెస్ పెద్దలు తర్వాత జరిగిన పరిణామాలతో ముగ్గురు డైరెక్టర్లపై అనర్హత వేటుపడడంతో డైరెక్టర్ల సంఖ్యాపరంగా ఐదుగురు డైరెక్టర్లు ఇప్ప మొండయ్యకు మద్దతు పలికారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మరియు డైరెక్టర్లకు నూతనంగా ఎన్నుకోబడిన ఛైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లు మల్క సూర్యప్రకాష్ రావు, ఒన్న తిరుపతి రావు, బానోతు సమ్మక్క కిషన్ నాయక్, సంగం రమేష్, సర్వ నాయక్ మరియు తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, యూత్ నాయకులు గడ్డం క్రాంతి, మండల రాహుల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగుల గూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట

*కాటారం, జూలై 16, ప్రభాతవార్త*

మండలంలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం అమ్మ మాట...అంగన్వాడి బాట కార్యక్రమాలు నిర్వహించారు. రేగులగూడెం, దేవరాంపల్లి, ఎస్సీ కాలనీ, గోపాలపూర్ అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని టీచర్లు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యతోపాటు పౌష్టికాహారం లభిస్తుందన్నారు. అంగన్వాడి టీచర్లు కమాలాదేవి, అన్నపూర్ణ, రోజా, దివ్య, మహిళలు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు అందరూ సహకరించాలి

**-చిట్యాల సిఐ డి మల్లేష్**

*గణపురం, జూలై 16, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని చిట్యాల సిఐ డి మల్లేష్ అన్నారు. మంగళవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక వ్యాపార వర్గాలతో పాటు వివిధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటూ ఎంతో అవసరమని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. ముఖ్యంగా నేరాలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని మండల కేంద్రంలో సుమారు 60 కెమెరాలు ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కెమెరాల ఏర్పాటుకు ముగ్గురితో కమిటి ఏర్పాటు చేసుకొని వ్యాపార వాణిజ్య వర్గాలందరూ సమిష్టిగా ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని తమ సిబ్బంది కూడా వ్యాపార వర్గాలకు సహకరిస్తారని సిఐ అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి అవసరమున్న చోట మళ్లీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో సీసీ కెమెరాల వల్ల ఎన్నో కేసులు పరిష్కారమ య్యాయని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి లతో పాటు వ్యాపారులు పాల్గొనారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

*చెన్నారావుపేట, జులై 16, ప్రభాతవార్త*



మండలం లోని అమీనాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఉచితంగా బ్యాగుల పంపిణీ చేపట్టారు. బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాల్నే హైమ వెంకన్న గౌడ్ దంపతుల మనుమడు ఇషాన్ పుట్టినరోజు వేడుకలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న విద్యార్థులకు బ్యాగులు అందించి వారికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవి, సొసైటీ ఛైర్మన్లు మురారి రవి, కడారి సాయిలు, అమ్మ రాజేష్, మేడి సతీష్, జన్ను నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

**-ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజుగౌడ్**

**-ఉస్మానియాలో జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించిన ఫెడరేషన్**

**-భారీ ఎత్తున సభ్యత్వ సేకరణ**



హన్మకొండ జిల్లాబ్యూరో-ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా పరిధిలోని జర్నలిస్టులందరికి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజెఎఫ్) అండగా ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజుగౌడ్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆదర్శలా కాలేజీలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ దామెర రాజేందర్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది జర్నలిస్టులు ఫెడరేషన్‌లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టీవీ రాజుగౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే వరంగల్ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్ళుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏర్పాటు చేసిన సిక్స్‌మెన్ కమిటీ త్వరగా చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నతిస్టులందరికి ఇంటి నివేషణ స్థలాలు పంపిణి చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిస్ట్‌పై దాడిని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఇలాంటి ఘటనలు జగరకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**-జర్నలిస్టుల సంక్షేమానికి కృషిం కార్యవర్గ సభ్యులు ఐలయ్య....**

ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విలేకరులతో పాటు, పట్టణ స్థాయి జర్నలిస్టుందరి సంక్షేమానికి ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా యూనియన్ కృషి చేస్తుందని హామి ఇచ్చారు. రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ కొర్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పనిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**-వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు కృషి చేయాలి: సీనియర్ జర్నలిస్టు రాజేందర్....**

ఈ సమావేశంలో సుమారు 50మంది వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లో చేరారు. సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు ఫెడరేషన్ కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ వేధికగా నిలువాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి కృషి చేయాలని వర్కింగ్ జర్నలిస్టులపై జరిగే దాడులపై ఫెడరేషన్ తగు విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాయింట్ సెక్రటరి మండ రాజేష్, సీనియర్ జర్నలిస్టులు తోటకూరి రాందాస్, మారుపట్ల శంకర్, సుమన్, సురేష్, డి.రవీందర్, హనుమకొండ సాగర్, శ్రీనివాస్, నితిన్, బిక్షపతి, అమ్జద్, సతీష్, కార్తిక్, చంద్రమౌళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సురేష్‌లాల్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్శిటీ పాలకమండలి సభ్యులుగా నియమించబడిన ఆచార్య సురేష్‌లాల్‌కు రంగసాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.రెడ్డప్ప, డాక్టర్ వాల్యానాయక్, అర్థశాస్త్ర విభాగంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# ఉన్నతశిఖరాలు అధిరోహించి విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలు పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :



ఉన్నత శిఖరాలు అధిరోహించి విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్టలు పెంచాలని కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయ బి.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేయూ ఫార్మసీ విద్యార్థులు ఖండాంతరాలలో ఉన్నారని, ఎన్నో ప్రముఖ సంస్థల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు. కేవలం ఉద్యోగం వైపే లక్ష్యం ఉండకూడదన్నారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయ ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల చేత ప్రాంగణ నియామకాలపై అవగాహన సెషన్‌లో ప్రాంగణ నియామకాలలో పాటించాల్సిన మెలకువలు తెలిపినట్లు ఆచార్య ప్రసాద్ వెల్లడించారు. ముఖ్యంగా చివరిసంవత్సరం విద్యార్థులు ప్రాంగణ నియామకాలు, గ్రూప్ డిస్కర్షన్ రోల్‌ప్లే, సమస్య పరిష్కారాలపై పవర్‌పాయింట్, ఆక్టివిటిలు చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు డీన్ ఆచార్య జి.సమ్మయ్య, అధ్యాపకులు ఆచార్య జె.కృష్ణవేణి, డాక్టర్ స్వరూపరాణి ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి ఏ కు మార్చాలని ర్యాలీ

రాయపర్తి, జూలై 16 ప్రభాతవార్త :



ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏ కు మార్చాలని కోరుతూ రాయపర్తి పట్టణంలో రాజీవ్ చౌరస్తా నుంచి మండల కార్యాలయం వరకు పెద్ద ఎత్తున రాయ పర్తి మండలకేంద్రంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ముదిరాజ్‌కులపెద్దలు, సంఘాల నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా ముదిరాజ్‌సంఘం మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి సోమన్న, మత్స్యశాఖ సహకారసంఘం జిల్లా సభ్యులు చెవ్వ కాశీనాథం, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వరు, కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, పొన్నం మొగిలి, రాయపర్తి మండల మహాసభ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ ముదిరాజ్‌లను అత్యంత వెనుకబడిన తరగతులుగా గుర్తించి ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పోరేషన్ నిధిని సమకూర్చి వారిని బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని తెలంగాణలో బీసీ జనాభాలో ముదిరాజులు అత్యంత కడుపేదరికంలో ఉన్నందున వీరిని గుర్తించి బీసీ కార్పోరేషన్‌లో ముదిరాజ్‌లకు అంటూ ఒక ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి వారిని వృద్ధిలోకి తీసుకరావాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియచేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రతీ మండలకేంద్రానికి సంబంధించిన ముదిరాజ్‌లు పెద్దలు కోరారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీఏ లోకి మార్చేవిధంగా జీవో తీసుకరావాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో రాయపర్తి మండల అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మెపా మండల ఉపాధ్యక్షులు షాపురం సాయన్న, మైలారం అధ్యక్షులు బోయిన కుమార్, బాధ అశోక్, బాధా సంపత్, జంగిలి నరేష్, నరసింహుల రమేష్, నరసింహుల రామ్మూర్తి, రాయపర్తి ముదిరాజ్ సంఘం కార్యదర్శి చెవ్వ యాకయ్య ముదిరాజ్, పెద్దపెల్లి వెంకన్న, కుక్కలరాజ్‌కుమార్, వివిధ గ్రామాల ముదిరాజ్‌సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కేఎన్ బయోా సీడ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-ఉద్యానవన అధికారులు సూచనలు పాటించండి: అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి**

**-ఫామ్ తోటల సాగుపై అనుమానాలు వద్దు: జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాస్ రావు**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:




ఎంసిఆర్‌సి ప్రధాన కార్యాలయంలో ఆయిల్ ఫామ్ తోటల రైతులకు సాగుపై అగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం కేన్ బయో సీడ్స్ కంపెనీ మేనేజర్ కుషాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంసీఆర్సీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణన రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు ఉద్యానవన వ్యవసాయ ఇరిగేషన్ అధికారులు సూచనలను పాటిస్తూ సాగుపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం జిల్లా ఉద్యాన వన అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రైతులు అనుమానాలు వద్దని, తగిన సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై ఏ విధమైన అనుమానాలు వద్దని, సిద్దిపేట జిల్లా, ములుగు జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామని రైతులకు అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని కేఎన్ బయో సీడ్స్ మేనేజర్ కుషాల్ రెడ్డి సాగు రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇరిగేషన్ అధికారి భవాని ప్రసాద్, మండల ఉద్యానవన అధికారి మానస, మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా, ఎంసీఆర్‌సి జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, సంఘం డైరెక్టర్లు సభ్యులు, రైతులు, ఎంసిఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలకమండలి సభ్యులకు ఘనసన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 16 ప్రభాతవార్త :



కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగు లు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని కేయూ నూతన పాలకమండలి సభ్యు లుగా నియమితులైన ప్రొఫెసర్ బానోతు సురేష్, డాక్టర్ నిమ్మ సుదర్శన్ అన్నారు. మంగళవారం కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.ఈసం నారాయణ, డాక్టర్ పుల్లా శ్రీనివాస్ నేతృత్వంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. కేయూ టెక్నికల్ అసోసియేషన్ యూనియన్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఈసం నారాయణ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రొఫెసర్ సురేష్‌లాల్, నిమ్మ సుదర్శన్‌లు హాజరై మాట్లాడారు. వర్శిటీలో ఎస్సీ,ఎస్టీ రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ బానోతు సురేష్‌లాల్, డాక్టర్ నిమ్మ సుదర్శన్‌లను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్.కిరణ్, సంగాల దయాకర్,బొక్క మొగిలి, దామెర ప్రకాష్, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ రమేష్, డాక్టర్ కొట్టె భాస్కర్, డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్, పొలోపాక ప్రభాకర్, ప్రవీణ్, పి.ప్రతాప్, ఎం.శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌ను ముట్టడించిన ఇంచర్ల గుడిసె వాసులు

**ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలని డిమాండ్**
**ఏబివిఎన్ఎస్ జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య**
**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్**

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులో గత పది సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకున్న (అంబేద్కర్ నగర్ కాలనీ) నిరుపేదలు సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేక స్వగ్రామాలలో స్వంత ఇళ్లు లేక నానా అవస్థలు పడుతున్న క్రమంలో పదేళ్ళ కింద ఇంచర్ల వద్ద గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి మాట నిలబెట్టుకోవాలని తెలిపారు. ఈ విషయంలో ములుగు జిల్లా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) చొరవ తీసుకొని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల మాజీ సర్పంచ్ మోరె రాజయ్య, ఎంసీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, అంబేద్కర్ గుడిసె వాసుల కమిటీ ఇంచార్జీ దండెబోయిన కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల బారి నుండి కేన్ భూములను కాపాడాలి ?

**భూముల పరిరక్షణలో ఎందుకింత నిర్లక్ష్యం ?**
**అధికారుల పట్టింపులేని తనంపై అనుమానాలు**
**ఇలాగైతే కేన్ భూములు కనిపించకుండా పోతాయి**
**కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్**

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట సమీపంలో గల కేన్ (సావులీగ) భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కేన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ, ప్రముఖ వృక్షశాస్త్ర నిపుణులు డా. సుతారి సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోనే అరుదైన వృక్షజాతి సంపదలో ఒకటైన కేన్ తెలంగాణలోని ఒక్క రామప్ప సమీపంలోనే ఉందని, ఇది నీరు, ఒండ్రుమట్టి సారవంతమైన భూమి ఎక్కడైతే ఎక్కువగా ఉంటుందో



అలాంటి ప్రదేశాల్లో ఏపుగా పెరుగుతుందని తెలిపారు. పాలంపేట సమీపంలో సుమారు 53 ఎకరాల్లో పెరిగిన కేన్‌ను పరిరక్షించేందుకు 1974 లో దాని ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించి రక్షిత ప్రాంతంగా ప్రకటించిందని అన్నారు. అరుదైన వృక్ష సంపద, 121 జాతుల మొక్కలు, వృక్షాలు ఉండటం వివిధ రకాలైన జంతు జాలం, పక్షులు ఉండటంతో జీవ వైవిధ్య ప్రాంతంగా ప్రకటించారని తెలిపారు. కాలం గడుస్తున్న కొద్ది కొంత మంది కబ్జాకోరులు సావులీగను తగుల బెట్టి, భూములను కబ్జా చేసి సాగు చేసుకుంటు న్నారని అన్నారు. ఫలితంగా కేన్ భూములు 53 ఎకరాల నుండి 43 ఎకరాలకు తగ్గిపోయిందని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు జరిగాక అప్పటి మంత్రి కీ.శే అజ్మీర చందూలాల్ కేన్ భూములను కపాడాలని అధికారులతో మాట్లాడి ఆయనే స్వయంగా పాలంపేట కేన్ ప్రాంతంలోకి వచ్చి ఫారెస్టు అధికారులతో ట్రెంచ్ ఏర్పాటు కు ఆదేశించి, వాటిని కాపాడాలని అధికారులకు సూచించారు. అయితే గత సంవత్సరం తిరిగి భూమి కబ్జాదారులు ట్రెంచ్‌ను పూడ్చేసి మళ్లీ భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం, ఫారెస్టు అధికారులు స్పందించి వెంటనే కేన్ ఉన్న భూమిని గుర్తించి తిరిగి ట్రెంచ్‌తో పాటు 43 ఎకరాల చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేసి వనమహోత్సవంలో భాగంగా దేశీయ మొక్కలను నాటాలని సతీష్ అధికారును డిమాండ్ చేశారు.

# ములుగు నియోజకవర్గ అభివృద్ధికి 400 కోట్లు

**రోడ్లు, సంక్షేమ భవనాలు, మోడల్ బస్టాండ్**
**ఏటూరునాగారం బస్ డిపో మంజూరు**
**30 వేల కోట్లతో రైతు రుణమాఫీ సన్నద్ధం**
**సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు**

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 400 లు కోట్లు వెచ్చించినట్లు ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వంగ రవి యాదవ్ మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి సీతక్క అని, ఇప్పటి వరకు నాలుగు వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు, ములుగు జిల్లా కేంద్రంలో మోడల్ బస్టాండ్ ఏర్పాటుకు, ఏటూరునాగారం బస్ డిపో ఏర్పాటుకు, ప్రతి మండలంలో సంక్షేమ భవనాలు నిర్మించుటకు నిధులు తెచ్చిన సీతక్కకు, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని రైతులకు సుమారు 30 వేల కోట్ల రూపాయలతో ప్రతి రైతుకు రూ. 2 లక్షలు రైతు రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి నల్లెల భరత్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదాల ఓం ప్రకాశ్, మైనార్టీ సెల్ ములుగు మండల అధ్యక్షులు శకీల్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, ఎస్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒరుగంటి అనిల్, బీసీ సెల్ జిల్లా కోశాధికారి ఒడ రాజు, ములుగు మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు బోయిని రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రేసోజు అభినవ్, జిల్లా నాయకులు జాఫర్ బాయ్, ధరావత్ సారయ్య, బిసి సెల్ మండల ప్రచార కార్యదర్శి బొంతల వేణు యాదవ్, మాదారపు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మచ్చ సందీప్

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్‌పార్టీ యువనాయకుడు మచ్చ సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. బచ్చన్నపేట మండలంలోని వ్యవసాయం సంబంధించిన వివరాలు వివరించడం జరిగిందని, దేవాదుల కాలువల ద్వారా చెరువులను నింపాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.

# ములుగు వార్త



## రేషన్ కార్డుతో లింకు లేకుండా రుణమాఫీ చేయాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్**

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



రేషన్ కార్డులతో లింకు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజక వర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చాక రుణమాఫీకి షరతులు విధించడం సరికాదని ఆయన తెలిపారు. ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు) ప్రమాణికంగా పంటల్లోను మాఫీ చేస్తామని వెల్లడించిందని ఇది ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రుణమాఫీ లో రేషన్ కార్డు లింకు పెట్టి షరతులు పెట్టడం పై జంపన్న నాయక్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీకి రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకుంటామని అన్నారని, మరీ రేషన్ కార్డు లేని వారి పరిస్థితి ఏంటని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఆయన విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వ రైతులకు పంట రుణాలే మాఫీ చేయనట్లు కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అందరి రైతుల రుణాలు మాఫీ చేస్తామని చెప్పి, ఇప్పుడు కొంత మందికే రుణమాఫీ చేస్తామని అనడం సరికాదని జంపన్న నాయక్ తెలిపారు.

## పట్టా భూములను సైతం కేన్ ట్రెంచ్ లోకి

**ఏడేళ్లు పంట సాగు చేయక నష్టపోయాం**
**మా భూముల జోలికి రావద్దంటున్న రైతులు**

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ సమీపంలో ఉన్న జీవ వైవిధ్య ప్రాంతం కేన్ భూముల ట్రెంచ్‌లో సుమారు ఆరుగురు రైతుల పట్టా భూములు ఉన్నట్లు తెలిసింది. గ్రామంలో రాజకీయ కక్షతో ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సదరు రైతుల పట్టా భూములు సుమారు 6 ఎకరాలను కలుపుకొని ఫారెస్టు అధికారులు ట్రెంచ్ కొట్టారు. అప్పట్లో బాధిత రైతులు ఎంత మొత్తుకొని గగ్గోలు పెట్టినా వారి ఆవేదనను పట్టించుకోలేదని తెలిసింది. గ్రామానికి చెందిన పట్టాలు కలిగిన రైతులు సుమారు ఆరుగురు ఏడేళ్ల పాటు తమకు చెందిన భూముల్లో సాగు చేయక నష్టపోయారు. పాలంపేట గ్రామానికి చెందిన కారుపోతుల సత్యంకు 2 ఎకరాల 20 గుంటలు, సల్లగొండ సమ్మయ్యకు 1 ఎకరం, వీరమళ్ల ప్రకాశ్‌కు 1 ఎకరం, వడ్డెపల్లి శంకర్‌కు 30 గుంటలు, ఆదెపు చంద్రమౌళికి 10 గుంటలు, మరో రైతుకు 10 గుంటల భూమికి పట్టాలు ఉన్నాయి. అయినప్పటికీ అధికారుల తీరుతో పంట సాగు చేయక నష్టపోయామని రైతు కారుపోతుల సత్యం తెలి పారు. అయితే ఈ భూముల విషయంలో గతంలో ల్యాండ్ సెటిల్ మెంట్ అధికారి సైతం పట్టాలు కలిగిన వారి భూములను వారికే వదిలి వేయాలని సూచించనట్లు సమాచారం. ఈ క్రమంలో ఒరిజినల్‌గా ఉండాల్సిన కేన్ భూమి సుమారు 54 ఎకరాలకు కాలం గడుస్తున్న కొద్ది 43 ఎకరాలకు వచ్చింది. ప్రస్తుతం మరింత ఆక్రమణకు గురై కేవలం 15 ఎకరాల నుండి 18 ఎకరాల వరకు మాత్రమే ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. అయితే ఈ అనుమానాలకు తావివ్వకుండా ఉండాలంటే ఫారెస్టు ఉన్నతా ధికారులు ఒకసారి స్పాట్‌ను కేన్ భూములు సరిగానే ఉన్నాయా లేవా అనే విషయం తేల్చాల్సి ఉంది. ఇదిలా ఉండగా పాలంపేట డిప్యూటీ రేంజర్ మధు బాబును కేన్ భూముల విషయం పై ప్రభాతవార్త సంప్రదించగా తాను పని ఒత్తిడి వలన కేన్ భూముల వద్దకు వెళ్ల లేదని, బీట్ ఆఫీసర్ ను పంపించి వివరాలు సేకరిస్తానని తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలతోనే పిల్లలకు బంగారు భవిష్యత్



అమ్మ మాట అంగన్‌వాడీ బాట

ర్యాలీలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి

ఏటూర్‌నాగారం,జూలై 16, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలతోనే పిల్లలకు బంగారు భవిష్యత్ అని జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన "అమ్మమాట అంగన్‌వాడీ బాట " మంగళవారం మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నుండి బొడ్రాయి వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, స్థానిక ఎస్ఐ తాజుద్దీన్‌లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలను అంగన్‌వాడీ సెంటర్‌లకు పంపించాలని, అప్పుడే పిల్లల యొక్క మానసిక, శారీరక ఎదుగుదల బాగుంటుందని సూచించారు. అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతమవుతాయని ఈ సందర్భంగా వారు అన్నారు.

**ఏసిడిపివో :** రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లందరినీ గుర్తించి వారందరికీ అంగన్‌వాడీలో ప్రవేశాలు కల్పించే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏసిడిపివో ప్రేమలత అన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు పాఠశాల వ విద్యపై వారికి ఆసక్తి కలిగే విధంగా వారిని తీర్చి దిద్దేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఈనెల 16 నుండి " అమ్మమాట అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని 20వ తేదీ వ రకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి రెండున్నర సంవంత్సరాలు పూర్తయిన పిల్లలను గుర్తించి వారందరినీ అంగన్‌వాడీ సెంటర్లకు పంపే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పిల్లల తల్లిదండ్రులను అంగన్‌వాడీ సెంటర్లకు ఆహ్వానించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, అక్కడి వాతావరణాన్ని వారికి వివరిస్తామని అన్నారు. అంగన్‌వాడీల్లో అందిస్తున్న పౌష్టికాహారం పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో దోహద పడుతుందనే విషయాన్ని తల్లిదండ్రులకు వివరించి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపే విధంగా అవగాహన కల్పిస్తామని అన్నారు. ఒక సారి పిల్లలు పాఠశాల విద్యపట్ల ఆసక్తి పెంచుకున్నట్లయితే భవిష్యత్‌లో అన్ని విధాలుగా రాణించే అవకాశాలుంటాయనే ఆలోచనతో ప్రభుత్వం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అంగన్ వాడీ సెం టర్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులందరికీ అస్పైస్మెంట్ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మండల సమాఖ్య సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# ఒక సిసి కెమెరా 100 మంది పోలీసుల భద్రత

అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే విజయవంతం

ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు దోహదం

మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో

సీసి కెమెరాలు ఏర్పాటు

ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి సూచనలు

మేడారం,జూలై 16, ప్రభాతవార్త: ప్రజలు ప్రశాంతంగా జీవించడం కోసం ప్రజల సహకారంతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపడు తున్నారు. ఆలయ ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పర్యటించారు. దొంగతనాల నివారణ కోసం రాత్రి సమయాల్లో బస్సు దిగిన ప్రయాణికుడు సురక్షితంగా చేరుకునే విధంగా అభద్రతా సీసీ కెమెరాలు దోహదపడతాయి. ప్రజల్లో అభద్రతా భావం పోతుందని, మండల వ్యాప్తంగా పర్యటించిన పోలీసులు సీసీ కెమెరాల ఏర్పట్లు, వాటి వినియోగాన్ని ప్రజలకు, మహిళలకు మరియు విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజలు అందించిన విరాళాల ద్వారా అందుకు దోహదపడే



పోలీసులు ఇచ్చిన విరాళాలు కూడా తోడుగా చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని జీపీలలో ఈ కార్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చింతా నారాయణ, హెడ్ కానిస్టేబుల్స్ వెంకన్న, సిబ్బంది ఆర్మీ రమేష్, పూజారి రమేష్, హోంగార్డులు, జాజ సాంబయ్య, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ గొండి రవీంధర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

గ్రామాల్లో వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి. వైద్యులు నిఖిల్

మంగపేట జూలై16, ప్రభాతవార్త వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదే విధంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, అదే విధంగా గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని దోమెడ వైద్యాధికారి కారం నిఖిల్ కోరారు. మంగపేట మండలంలోని మారుమూల గ్రామాల్లో ప్రతీ సంవత్సరం సీజనల్ వ్యాధులు ఎక్కువగా ఉంటాయని అందుకే ప్రతీ గ్రామంలో ఉచితంగా వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈశిభిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణకు రక్త నమూనాలను సేకరించి రోగాలను గుర్తించి వారికి ఉన్న వ్యాధిని గుర్తించి అప్రమత్తం చేయడం వారికి ముందులు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి పరిధిలోని ఉన్న దోమెడలో వైద్యశిభిరాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ విధ్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఆశ్రమ బాలుర పాఠశాల వసతి గృహంలో వంటశాల, భోజనశాల పరిశుభ్రతను పరిశీలించి సిబ్బంది మొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చుంచుపల్లి ఆరోగ్య ప్రాథమిక కేంద్రం పరిధిలోని మల్లూరులో డాక్టర్ యమున ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని సూచించారు. గ్రామంలో ఇంటింటా ఫీవర్ సర్వేను నిర్వహించారు. రాంబాబు, సీతమ్మ, పోదెం రవి, సీతారావమ్మ, సోమలక్ష్మీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.





# ఐటిడిఏ ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు

ఉద్యోగుల ఆరోగ్యంపై ఆలోచించిన ఏకైక వ్యక్తి పీవో

పలువురి అభినందనలు



**ఏటూర్‌నాగారం,జూలై 16, ప్రభాతవార్త:** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఏటూర్‌నాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 58 మంది ఉద్యోగులకు స్క్రీనింగ్‌తో సహా పలు వైద్య పరీక్షలు బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, సిటిపి, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐటిడిఏ ఉద్యోగుల ఆరోగ్యం గురించి ఆలోచించే అధికారులలో మొదటి ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా ఐఏఎస్ అని పలువురు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏపివో వసంతరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవడం సహజమని, తరచూ వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని గుర్తించిన ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా (ఐఏఎస్)కు ఉద్యోగులందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఇటువంటి స్క్రీనింగ్ కార్యక్రమం జరగలేదని ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నాయో ముందుగా గుర్తించుకోకపోవడంతో ఎంతో నష్టపోయే అవకాశం ఉందని, ఈ కార్యక్రమం ద్వారా ముందుగానే తెలుసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, ఎస్ఓ రాజ్ కుమార్, వైద్యులు డా. నరహరి, డా. సుజాత, డా. మౌనిక, అనూష, వద్యై సిబ్బంది, ఐటిడిఏ సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు వైద్యశాలలను తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌వో

**ఏటూర్‌నాగారం, జూలై 16, ప్రభాతవార్త:** ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని పలు ప్రైవేటు వైద్య శాలలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాషా హాస్పిటల్, ఆరాధ్య హాస్పిటల్స్‌ను సందర్శించి ప్రభుత్వ నియమ నిబంధ నలలకు అనుగుణంగా



వైద్య ఆరోగ్యశాఖ అనుమతులతో వైద్యశాలలను నిర్వహించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన ప్రకారం వైద్యశాలలో రోగులకు బెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని, వైద్య శాలలోనే ఇన్ పేషెంట్ సమాచారం, రోగికి సంబంధించిన కేషిట్‌నందు వ్యాధి సమాచారం పొందుపరచాలని సూచించారు. వైద్యశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత పాటించాని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధి అని నిర్ధారణ అయితే రోగుల వివరాలను జిల్లా వైద్యఆరోగ్యశాఖకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వైద్యఆరోగ్యశాఖ నిబంధనలు పాటించా లని పాషా హాస్పిటల్ మరియు ఆరాధ్య హాస్పిటల్స్‌కు నోటీసులను అందజేశారు. హాస్పిటల్ నిర్వహించే వారు, రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులో పేర్కొన్న ప్రకారంగా అనుమతులు పొందిన తరువాతనే వైద్యశాలలు, రోగ నిర్ధారణ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# మున్సిపాలిటీకి ఆదాయ మార్గాలను పెంచుకునే దిశగా దృష్టి సారించాలి

**-మున్సిపాలిటీ ఆస్తులను గుర్తించి వాటినివేదికలను అందజేయాలి...**

**-మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ లేనివారిని గుర్తించి తక్షణమే నోటీసులు ఇవ్వాలి...**

**-భూపాలపల్లి మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

భూపాలపల్లి మున్సిపాలిటీకి ఆదాయ మార్గాలను పెంచుకునే దిశగా ప్రజాప్రతి నిధులు, అధికారులు దృష్టి సారించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి పట్టణం లోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రధానంగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ మార్గా



లపై దృష్టి సారించాలని, మున్సిపల్ ఆస్తులను గుర్తించి రెండు, మూడు రోజుల్లో నివేదికలను సమర్పించాలని కమిషనర్ను ఎమ్మెల్యే కోరారు. సమా వేశంలో పలువురు కౌన్సిలర్లు మున్సిపల్‌కు ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయని అడగగా కమిషనర్, మున్సిపల్ అధికారులు సమాధానం ఇవ్వక పోవడంతో ఎమ్మెల్యే జీఎస్సార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే వర్షా కాలన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ తీగలు ఊడిపడడం వంటి ఘటనలు జరుగు తుంటాయని...కావున, క్షేత్రస్థాయి సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి ఎవరికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా వెంటనే స్పందించాలని కోరారు. అదేవిధంగా, భూపాలపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి వెంట డివైడర్ మధ్యలో ఉన్నటువంటి కోనోకార్పస్ చెట్ల వలన ప్రజలకు శ్వాసకోస వ్యాధులు కలుగుతున్నాయని, వాటిని పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో వేరే చెట్లను నాటాలని సూచించారు. భూపాలపల్లిలో దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్‌లను తీసుకోకపోవడం మూలన, మున్సిపల్ ఆదాయానికి గండి పడుతుందని పలువురు కౌన్సిలర్లు కోరగా, వాటిపై కమిషనర్ దృష్టి సారించి, ఆదాయం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధా నంగా రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నా యని, రోడ్లవెంట మురికి కాల్వలలో చెత్తా, చెదారం నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కాలనీలలో దోమల నివా రణకు రెగ్యూలర్‌గా ఫాగింగ్ చేయాలన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, సింగరేణి క్వార్టర్స్, పలు పార్టీల రాజకీయ కార్యాలయాల నుండి పెం డింగ్‌లో ఉన్న ఆస్తి పనున్నలు మొత్తం వసూలు చేయాలని కమిషనర్ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, భూపా లపల్లి ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ డీఈ శ్రీనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, పలు వార్డుల కౌన్సిలర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# పరకాలపై నా మార్కు చూపిస్తా

**-పట్టణంలో డ్రైనేజీలు నిర్మిస్తా**

**-ఏడాదిలోగా శాశ్వత పరిష్కారం**

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జులై 16, ప్రభాతవార్త*

పరకాల పురపాలక సంఘం పరిధిలోని వీధులలో డ్రైనేజీ వ్యవస్థ కల్పన కోసం శాశ్వత చర్యలు చేపట్టి పరిష్కరిస్తానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పరకాల పట్టణంలోని పూర్వ సైదు కాలువల పున:నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తానని తెలిపారు.పరకాలలో డ్రైనేజీ వ్యవస్థ అస్త వ్యస్థంగా ఉందని,దానిని పరిష్కరించేందుకు ప్రతిపాదనలు చేసి ముఖ్య మంత్రికి సమర్పించి నిధులు తెస్తానని ఆయన అన్నారు.అలాగే పట్టణంలో పైప్లైన్ వ్యవస్థ సక్రమంగా లేదని గుర్తించినట్లు తెలిపారు.వర్షపు నీరు ఏ వీధిలో కూడా నిలిచిపోకుండా ఒక ఏజెన్సీ ద్వారా సర్వే నిర్వహించి కాలువల నిర్మాణం చేపడుతామని తెలిపారు.పట్టణంలో గత 20 సంవత్సరాలకు పైగా డ్రైనేజీ వ్యవస్థ దయనీయంగా ఉందన్నారు.వర్షాలు పడిన సమయంలో పట్ట ణంలో చాలా ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, వీటికి శాశ్వత పరి ష్కార చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్సి పాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అంతర్గత డ్రైనేజీని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటు న్నామ న్నారు. గతంలో అస్థ వ్యస్థంగా ఉన్న డ్రైనేజీని భవిషత్ తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మిస్తున్నామని,ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.గత ప్రభుత్వంలో పరకాల నియోజకవర్గం అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సహ కారంతో ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజా నీకానికి ఇచ్చిన హామీలను నెర వేరు స్తామన్నారు.బీటి, సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చేస్తామని వెల్ల డించారు. మరికొన్ని నెలల్లో పరకాల పట్టణ రూపురేఖలు పూర్తిగా మారి పోతాయ న్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పని చేస్తుందన్నారు.ఎక్కడ అవినీతి లేకుండా ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తామన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాడి కల్పినాదేవి, మున్సిపల్ కమిషనర్ నర్సింహ, కౌన్సిలర్లు, రెవెన్యూ ఆర్‌డబ్ల్యూఎస్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మేడారంలో వన మహోత్సవం...!

**లక్ష మొక్కలు లక్ష్య సాధనకోసం అందరూ కృషి చేయాలి**

**ప్రతి ఒక్కరు ఒక మొక్కనాటితే గ్రామాలన్నీ ఆహ్లాదకరమే**

**జాతర పరిసరాలలో రోడ్ల వెంట మొక్కలు నాటిన అధికారులు**

**భక్తులకు చల్లటి గాలి వీచే విధంగా చెట్లు పెరగాలి**

**డిఆర్‌డివో శ్రీనివాస్ సూచనలు**

*మేడారం,జూలై 16, ప్రభాతవార్త:*

ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మొక్కలు నాటాలని, ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం నవ మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టింది. మేడారంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఎంపివో శ్రీధర్‌రావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడారం పరిసరాలలో





రెడ్డిగూడెం ఏరియాల్లో వన మహోత్సవ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. మేడారం లోని గ్రామ పంచాయతీ నుండి గద్దెల వెనుక వైపుకు ఈ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం అక్కడి నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ మొక్కలు నాటాలి, ప్రజలను కాపాడాని అనే నినాదంతో మేడారం ఊర్లోకి వెళ్లారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో శ్రీనివాస్ మాట్లా డుతూ పాఠశాల ( పభుత్వం చేపట్టిన ఈ వన మహోత్సవాన్ని ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కార్యక్రమంరలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాల న్నారు. లక్ష మొక్కలు సాధనలో అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటితే ప్రభుత్వం తలపెట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు. మొక్కలు పెంచడం ద్వారా గ్రామాలు ఆహ్లాదకరంగా ఉంటాయన్నారు. అంతే కాకుండా జాతర పరిసరాల్లో రోడ్ల వెంబడి అధికారులు మొక్కలు నాటారు. మేడారం ఈవో రాజేందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, ఎంపివో శ్రీధర్‌రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం వల్ల అవి వృక్షాలై భక్తులకు చల్లని నీడనిస్తాయని అన్నారు.

# సిఐని కలిసిన తీన్మార్ మల్లన్న టీం

*ములుగు, జూలై 16, ప్రభాతవార్త :*



ములుగు సిఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జీ అచ్చు నూరి కిషన్ ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఆయనకు శాలు వాతో సత్కరించి హార్థిక శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి కోగిల రాంబాబు, దివంగత నేత కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మాజీ జిల్లా అధ్య క్షుడు కీ.శే నల్లెల కుమారస్వామి శిశ్యుడు మేడం రమణాకర్, నాగరాజు, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు

**-నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం**

**-కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణిలో**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై16,ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అనంతరం మొదటిసారిగా మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.80కోట్ల నిధులు తీసుకొచ్చానని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 99మంది లబ్ధిదారులకు రూ.99లక్షల 11వేల 484 రూపాయలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధును దగా చేశారని మండిపడ్డారు. నూతన ప్రభుత్వం రైతుల నుండి సలహాలు తీసుకొని వారి కొరిక మేరకే రైతుబంధు అంద జేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పెంపును దసరా నుండి అమలు చేస్తామ న్నారు. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లు అందజే స్తామన్నారు. అదేవిధంగా మహిళలకు 2500 అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు లక్ష్మారెడ్డి, సూర్నపు సోమయ్య, పోతురాజు, భూక్య శ్రీను, వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

*మరిపెడ,జూలై16,ప్రభాతవార్త*

విద్యాలయాలు ఆదునిక దేవాలయాలు అని బాల్యంలో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అగస్టీన్స్ పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యా ర్థులు ఇంటి వద్ద తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఆటలు ప్రధాన మన్నారు. అదేవిధంగా ఈ విద్యాసంవత్సరం పదికి పది జిపిఏ సాదించిన విద్యార్థులకు నగదు పారితోషికం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, ప్రిన్సిపల్ సిస్టర్ దీన, కరస్పాండెంట్ షీనాటోమ్, వైస్ ప్రిన్సిపల్ ఫ్రాన్సీ, వ్యాయామ ఉపాద్యాయుడు సుమన్, జాస్మిన్, లునావత్ చరణ్, జాటోతు శ్రీజ, బాధావత్ గణేష్, ఇందు, గణేష్, ప్రియాంక, భరత్, రేవంత్, భాగ్యశ్రీ, దినేష్, ప్రణతిరాయ్, చరణ్, జెస్సి, జయరాం, చరణ్, భార్గవి, సాయి, వరుణ్, నేహ తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేటలో నామినేటెడ్ పోస్టులకు డిమాండ్ ఎక్కువే

## పైసల కోసమే సాగదీసుడా?

**మొదటి పేజీ తరువాయి**




మార్కెట్ ఛైర్మన్ నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఆలస్యం జరగడానికి డిమాండ్‌తో పాటు డబ్బులు చెల్లించుకోవాల్సిన పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తుంది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పరిధిలో ఉన్న మార్కెట్ ఛైర్మన్ పదవి కోసం నియోజకవర్గమే కాక పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండల కాంగ్రెస్ నాయకులు సైతం పోటీ పడుతున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే శేశ్విని రెడ్డి ఈసారి పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి నుండి కాంగ్రెస్ నాయకులు పదవిని ఆశిస్తున్నట్లు దానికి ఆమె మాట ఇచ్చినట్టు వినికిడి, దానిలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నడికూడా వెంకటయ్య, చెన్నారం మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బరిగల బాబు, బడౌత పురం మాజీ సర్పంచ్ సాయి, అయినవోలు మండలం నందనం గ్రామానికి చెందిన యాఖర సాంబయ్య, రాయపర్తి మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ఇంకా మండల నాయకులు, గ్రామ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామినేటెడ్ పదవి కోసం పోటీపడుతున్నారు. ఇదంతా ఒక తంతు అయితే వీటి మధ్య పోటీని నెలకొల్పి డబ్బులు ఇచ్చిన వారికి పదవి అన్న వార్త కూడా వినబడుతున్నది. ఏది ఏమైనా నామినేటెడ్ పోస్టుకు ఉన్న ముసుగు తెర తీసి సరైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడికి పట్టం కడతారని నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

## బోనాల పండుగకు

# విస్తృత ఏర్పాట్లు చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**



*పోచమ్మ మైదాన్, జులై 16, (ప్రభాతవార్త*

నగర వ్యాప్తంగా జరగనున్న పోచమ్మ బోనాల పండుగకు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో ఇంజనీరింగ్, శానిటేషన్, విభాగ ఉన్నతాధికారులతో త్వరలో జరగనున్న బోనాలు, బీరన్న ఉత్సవాల నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై జరిగిన సమా వేశంలో మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ ఆషాఢ మాసంలో పోచమ్మ బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించు కునేందుకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నగరంలోని అన్ని ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లతో పాటు అంతర్గత రహ దారులకు డస్టింగ్ వేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ బల్దియా వ్యాప్తంగా రహదారులపై ఏర్పడే గుంతలు పూడ్చాలని, మ్యాన్ హోల్‌పై కవర్ ఉండేలా చూడాలని అన్నారు. ఇంతకు ముందు తవ్విన ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారెడ్డి, ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, డిఈలు సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈఈలు బిఎల్.శ్రీనివాస్, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఈలు రవికిరణ్, సంతోష్‌బాబు, రంగారావు, శివానంద్, ఏఈలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడండి

## ప్రజాపాలన సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీలో మేయర్

## గుండు సుధారాణి



*పోచమ్మ మైదాన్, జులై 16, (ప్రభాతవార్త*

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవా కేంద్రాలను నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం ఆకస్మికంగా సందర్శించి దరఖాస్తుల నమోదు, సవరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ప్రజలకు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీకి లబ్ధి అందని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు స్వీకరించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తులను తనిఖీ చేసి నమోదు చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన కార్యాలయంలోని రెవెన్యూ, జనన, మరణ, ప్రజారోగ్య, పరిపాలన, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక తదితర విభాగాలను సందర్శించి సిబ్బంది హాజరు పరిశీలించి నిర్వర్తించే విధులు అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల అంకితభావంతో పని చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మేయర్ హెచ్చరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తుదారుల వినతులు త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ సూచించారు. మేయర్ వెంట సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సెక్రటరీ విజయలక్ష్మి, ఎస్ఈ కృష్ణారావు, పిఆర్ఓ ఆయూబ్ అలీ, పర్యవేక్షకులు ఆనంద్ ఉన్నారు.

## నీరునిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన**

*పోచమ్మ మైదాన్, జులై 16, (ప్రభాతవార్త*

వర్షాలు కురుస్తున్న క్రమంలో వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధిలోని జూపార్కు వెనుక వైపు గల ప్రాంతం, అంబేద్కర్ భవన్, ప్రెసిడెన్సీ స్కూల్, శ్రీసాయి నగర్ కాలనీ, నయీమ్ నగర్ బ్రిడ్జి, అలంకార్ జంక్షన్, అజర హాస్పిటల్ ప్రాంతంలో ఇటీవల నూతనంగా నిర్మితమైన బ్రిడ్జి, పోతన నగర్ 12 వెంట్స్ ప్రాంతంతో పాటు వరంగల్ పరిధిలోని బట్టల బజార్ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంతం, గోపాల స్వామి గుడి ఏరియాలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అజర హాస్పిటల్ ప్రాంతంలో ఇటీవల నిర్మితమైన బ్రిడ్జి ప్రాంతంలో నాలాకు అనుకుని ప్రమాదకరంగా వృక్షం ఉన్నందున దాన్ని తొలగించాలని డిఎఫ్ఓను ఆదేశించారు. సోమవారం కురిసిన వర్షానికి జలమయం అయిన ప్రాంతాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాన్‌సూన్ బృందాలు, డిఆర్ఎఫ్ సిబ్బంది, శానిటేషన్ బృందాలు సమన్వయంతో పని చేస్తూ వరద నీరునిల్వ ఉండకుండా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డిఇలు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, ఆఫీసర్ శ్రీకాంత్, రంగారావు, రవికిరణ్, శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, భాస్కర్, ఏఈలు దొడ్డిపాటి హరికుమార్, రాగి శ్రీకాంత్, హబీబ్, ఎస్ఐలు గోల్కొండ శ్రీను, కరుణాకర్, శ్యామ్‌రాజ్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## భాషా పండితులు పీఈటీల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి

**టిఎస్‌యుటిఎఫ్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 16, (ప్రభాతవార్త :*



భాషా పండితులు పీఈటీల పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఖజానా అధికారి డిటిఓ వరంగల్‌ను కలిసి, ఇటీవల భాషా పండితులు, పిఈటి ఉపాధ్యాయ పోస్టులను, స్కూల్ అసిస్టెంట్‌గా అప్ గ్రేడ్ చేసి ఆ పోస్టుల్లో అర్హత గల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ వేతనములు పొందుటకు, బిల్స్ సబ్మిట్ చేయుటకు ఆయా పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని తగిన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు జిల్లా కోశాధికారి ఎస్.ఏ.రవూఫ్ పాల్గొన్నారు.

## అమ్మమాట.. అంగన్ వాడి బాట

*వరంగల్, జులై 16, (ప్రభాతవార్త*



తెలంగాణలో రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అమ్మమాట.. అంగన్వాడి బాట అనే కార్యక్రమం గ్రేటర్ వరంగల్ నగరంలోని 34వ డివిజన్ శివనగర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ విశ్వజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ విశ్వజా మాట్లాడుతూ.. అంగన్‌వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రభుత్వం అమలు చేసేందుకు ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు అమ్మమాట అంగన్వాడి బాట చేపట్టిన కార్యక్రమాలను ఈ రోజు ర్యాలీ తీయడం జరిగింది. ర్యాలీలో చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు ప్రీ స్కూల్ పిల్లలను నమోదు చేయాలని సూచించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ క్లాసులు అంగన్వాడి కేంద్రాలలో బోధించడం జరుగుతుందని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదేవిధంగా అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసలు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో సూపర్వైజర్ ఎం.రమాదేవి, టీచర్ రాజశ్రీ, ఆయా అలివేలు, సూపర్వైజర్స్, శివనగర్ టీచర్లు, ఆయాలు, ఆశ ఏఎన్ఎం కొరియాపాటి రాధిక గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఏరియా తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న హుండీ లెక్కింపు

*ఐనవోలు,జులై16,(ప్రభాతవార్త*



ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కిం చారు. 109 రోజులకుగాను హుండీ ఆదాయం రూ.24,93, 422లు రాగా వివిధ టికెట్ల ద్వారా రూ.90,77, 405లు సమ కూరగా టికెట్స్, హుండీ కలిపి మొత్తం ఆదాయం రూ.1,15,70,827లు వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. మిశ్రమ,వెండి,బంగారం తిరిగి హుండీలో వేశారు.ఈ కార్య క్రమంలో దేవాదాయశాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు జి.సంజీవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్,శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవ సమితి సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పనిసర్దుబాటును నిలిపివేయాలి

**- టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్**

*జనగామ కలెక్టరేట్, జూలై 16 ప్రభాతవార్త :*



జిల్లాలోని పలు పాఠశాలల్లో మండల విదాయధికారులు, నోడల్ అధికారులు ఉపాధ్యాయుల పనిసర్దుబాటును నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి స్పష్టమైన ప్రాతిపదిక లేకుండా విద్యావ్యాప్తికి విద్యాప్రమాణాలు అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా ఉంటున్నాయని, వెంటనే వర్క్ అడ్జస్ట్మెంట్‌ను నిలిపివేయాలని కోరుతూ టీపీటీఎఫ్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాముకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలు ప్రమోషన్లలో ఉన్నతపాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులను కేటాయించారని, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేసి కొన్ని పోస్టులు హైడ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు అరకొరగా ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల నుంచి కొందరిని మళ్లీ వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉన్నత పాఠశాలలకు, ప్రాథమికోన్నత పాఠశాలలకు కేటాయించడం వల్ల ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుందన్నారు. దానివల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోనున్నట్లు తెలిపారు. ఫలితంగా పేద గ్రామీణ విద్యార్థులను విద్యకు దూరం అవుతూ నాణ్యమైన విద్యను పొందే హక్కుకు నిరాకరించబడుతుంద న్నారు. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పాటించకుండా విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయుల పని సర్దుబాటును వ్యతిరికిస్తున్నామని, సర్దుబాటుకు బదులుగా ఉపాధ్యాయుల అవసరం ఉన్నచోట డీఎస్సీ ద్వారా నియామకం అయ్యేవరకు విద్యావలంటీర్లను నియమించాలని కోరుతున్నామన్నారు. డీఈవోను కలిసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు యండి.అంకుశావళి, జిల్లా కార్యదర్శులు కె.శ్రీరామ్, కనకయ్య ఉన్నారు.

## అమ్మ మాట అంగన్‌వాడీ బాట ప్రచార ర్యాలీ

*జనగామ టౌన్, జూలై 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా జనగామ సెక్టార్ అర్బన్‌లోని ఐసీడీఎస్ పరిధిలో ఉన్నటువంటి సత్రం కాలనీ, కురుమ వాడ, హనుమాన్ వాడ 1 అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించడంలో భాగంగా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపు సభ్యులు, ప్రీస్కూలు పిల్లల కుటుంబ సభ్యులు, ప్రీస్కూల్ పిల్లలు, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు జనగామ సీడీపీవో డి.రమాదేవి ప్రారంభించారు. అనంతరం సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యులతో, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించగా సమావేశంలో సీడీపీఓ రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ రెండున్నర సంవత్సరాలు నిండిన బాలబాలికలను అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదుచేసి చేర్పించాలని కోరారు. ఆటపాటలతో కూడిన విద్య, పోషకాహారంను వారికి అందించడం జరుగుతుందన్నారు. దీనిద్వారా బాలల్లో మానసిక ఎదుగుదలకు పునాది ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జనగామ సెక్టార్ అర్బన్ సూపర్‌వైజర్ పూర్ణిమ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిర్వహించడం జరుగుతుందని, రెండున్నర సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వి.స్వర్ణలత, కె.జయ, అంగన్‌వాడీ హెల్పర్స్ ప్రమీల లక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జడ్పీటీసీ రాంబాబు జన్మదిన వేడుకలు

*రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ప్రజాసంఘాలు, కాంగ్రెస్‌నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సంఘాలు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు రాంబాబుకు బోకే అందించి శాలువాలతో సత్కరించి కేక్ కట్‌చేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన మాజీ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్, జనగామ రైస్‌మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బెలిదె వెంకన్న, నాయకులు చింతకుంట నరేందర్‌రెడ్డి, మేకల నరేందర్, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్,లోనె శ్రావణ్, సుల్తాన్ నర్సింహారెడ్డి, నీలం యువరాజ్, రాసమల్ల కొండయ్య, గాదె రమేష్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీజేపీ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

*పాలకుర్తి, జూలై 16 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు నూతన మండల కమిటీతోపాటు పార్టీ మోర్చల అధ్యక్షులు, మండల నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శులుగా పాలకుర్తికి చెందిన పెనుగొండ సోమేశ్వర్, మారం రవికుమార్, బమ్మెర వేల్పుల దేవరాజు, ఉపాధ్యక్షులుగా బోనగిరి శ్రీను, కొండాపురం కమ్మగాని నాగేష్, కాసోజు సమ్మయ్యచారి ఈరవెన్ను, నూనావత్ శంకర్ దుబ్బతండ, ఈర్లరాజు తిరుమలగిరి, కార్యదర్శులుగా పిట్టల సైదులు, గుగ్గిళ్ల ముక్కదం, గుగ్గిళ్ల సురేష్, వినయ్, కార్యవర్గ సభ్యులుగా చల్ల వినయ్, రాజునాయక్, అనగండ్ల వెంకన్న, ఓబీసీ మోర్చ అధ్యక్షుడిగా మామిండ్ల వెంకన్న, ఎస్టీ మోర్చ అధ్యక్షుడిగా లకావత్ రవి, మహిళ మోర్చ అధ్యక్షురాలుగా లకావత్ సుజాత, కిసాన్‌మోర్చ అధ్యక్షుడుగా కె.వమేందర్, మైనార్టీ మోర్చ అధ్యక్షుడిగా ఎండి.నజీర్, దళితమోర్చ అధ్యక్షుడిగా కొడిశాల యాదగిరి, యువమోర్చ అధ్యక్షుడుగా గోనె అమరేందర్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా ప్రవీణ్‌లను ఎన్నుకోవడం జరిగిందని వారికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు దుంపల సంపత్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులుప కర్ల శ్రీనివాస్‌రెడ్డి, చౌడ రమేష్, శివరాజ్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మమేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్, సహాయ సహకారాలతో పాలకుర్తి మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్ పాల్గొన్నారు.

## చేయూత అందించిన యువత

*తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల నాగయ్య అదే గ్రామానికి చెందిన మంచినీళ్ల వెంకవ్వ ఇద్దరు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. మంగళవారం రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఇరు కుటుంబాలకు 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందచేశారు. కార్యక్రమంలో సభ్యులు జొన్నగోని రాజు, భోగం అనూప్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం



## బెల్టు షాపులు నిలిపివేయించాలని వినతి

*తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండలకేంద్రంలో లైసెన్స్‌లతో రెండు మద్యం దుకాణాలు ఉండగా పదులసంఖ్యలో బెల్టుషాపులలో మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని, దీనిని నిలిపివేయించాలని మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐ శ్వేతకు వినతిపత్రం అందచేశారు. దీనిపై చొరవ తీసుకొని బెల్టుషాపులను త్వరగా మూసివేయించాలని ఎస్ఐని కోరారు. కార్యక్రమంలో తరిగొప్పుల మండల మాజీ అధ్యక్షులు చిలువేరు సంపత్, మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు, పింగిలి ఇంద్రారెడ్డి, ఎర్రవెల్లి పోషయ్య కొయ్యడ రాజు, అర్జుల అరుణ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పండుగ కనకయ్య, చెన్నూరి మహేందర్, దామెర మైఖేల్, అర్జున పోసిరెడ్డి, ఎర్రవెల్లి దానిల్, సుంకరి యాదగిరి,తలకొక్కుల రవి, మామిడాల కొమురెల్లి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, దామెర జోసఫ్, అర్జుల కర్ణాకర్‌రెడ్డి, ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, సుంకరి అనిల్, భిక్షపతి, రాజు, విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా శీత్ల భవాని పండగ

*తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :*



గిరిజనుల ఆరాధ్య దైవమైన శీత్ల భవాని వేడుకను మండలకేంద్రంలోని మాన్సింగ్‌తండాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయం ఉట్టిపడేలా గిరిజన మహిళలు తమ వేషధారణలతో నెత్తిన బోనాలతో, ఆటపాటలతో ఊరేగింపుగా తండా పొలిమేరల్లో ఏర్పాటుచేసిన సీత్లాభవాని విగ్రహాల వద్దకు వెళ్లారు. అక్కడ అమ్మవారికి నైవేద్యం పెట్టి పూజించారు. ఆచారం ప్రకారం కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటిపై నుంచి పశువులను దాటించారు. ఈసందర్భంగా గిరిజన పెద్దలు మాట్లాడుతూ వర్షాలు భాగా కురిసి పిల్ల జెల్లా పాడి పశువులు అందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో లకావత్ చంద్రభాను, హనుమంతు, జీవన్, శ్రీకాంత్, తిరుపతి, భూక్య రాజు, నర్సు, లకావత్‌రవి, నునావత్ భిక్షపతి, గేమ, రామ్‌చంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట అంగన్‌వాడీ బాటపై అవగాహన

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని అంగన్‌వాడీ 4వ సెంటర్ టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంను ఆ సెంటర్ వీధులలో నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైర్ మనోహర పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, రెండున్నర నుంచి ఆరు సంవత్సరాల వయసు లోబడి ఉన్న పిల్లలను బడికి పంపించాలని తెలిపారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు బోధిస్తామ న్నారు. చిన్నారుల పౌష్టికాహారం అందిస్తూ వారికి చదువుతోపాటు వారి ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రం ఎంతో దోహదపడు తుందన్నారు. టీచర్ జ్యోతి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రజలను సన్నద్ధం చేయాలి

**నర్సంపేట, జూలై 16, ప్రభాతవార్త**

కేంద్ర బీజేపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రజలను సన్నద్ధం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ సిపిఐ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ నర్సంపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం ఇల్లందుల సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం వైపు నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కార్మికుల వేతనం పెంపు అధిక ధరలను నియంత్రించి ధరలను అదుపులోకి తీసుకువచ్చి ప్రజలకు నిత్యావసర



సరుకులు ధరలు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు త్వరగా సరైన చర్యలు చేపట్టాలని అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వ పని విధానం వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 26,27 తేదీలలో నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, నర్సంపేట నెక్కొండ కానాపురం మండల కార్యదర్శులు కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, బానోత్ వీరు నాయక్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఐత యాకుబ్ పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసం ముదిరాజ్‌లు ఏకం కావాలి

**దుగ్గొండి, జూలై 16, ప్రభాతవార్త**



హక్కుల సాధనే లక్ష్యంగా ముదిరాజ్ కులస్తులందరు ఏకం కావాలని ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి అన్నారు. మంగళవారం వారు దుగ్గొండిలో ముదిరాజ్ సంఘం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, వరంగల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చాలన్నారు. ముదిరాజ్ కులస్తుల కార్పొరేషన్ ఏర్పాటుకు వెయ్యికోట్లు కేటాయించాలని, ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, చెరువులపై పూర్తి హక్కులను ముదిరాజ్‌లకే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 20వ తేదిన ఎంఆర్వో కార్యాలయంలో వినతిపత్రం కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేయాలి

**దుగ్గొండి, జూలై 16, ప్రభాతవార్త**



గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని అంగన్‌వాడి టీచర్ సోమ స్వరూప అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మంగళవారం అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దంపతులను సన్మానించిన మహిళా సంఘాల నాయకులు

**నెక్కొండ, జూలై 16, ప్రభాతవార్త**



మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రతి నెల జరుపుకునే మహిళా సంఘాల మహాసభను వర్షాకాలంలో కిందకూర్చోవడానికి ఇబ్బంది ఉందని తెలియజేసిన వెనువెంటనే సంఘానికి 30 కుర్చీలను మాజీ సర్పంచ్ లావుడ్య సరిత తిరుమల్ అందించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వంటేరు రాకేష్, స్కూల్ హెడ్మాస్టర్ యుగేందర్, మాజీ వార్డు మెంబర్ బొల్లెబోయిన సురేష్, గ్రామ పెద్దలు పసునూటి లక్ష్మీనారాయణ, మహిళా సంఘాల ఏపీఎం, సీసీ, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నాటు సారాయి స్వాధీనం

**నెక్కొండ,జూలై 16, ప్రభాతవార్త**



నెక్కొండ గ్రామంలో మంగళవారం పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా నాటు సారాయి రవాణా చేస్తున్న బాణోతు మంజుల, భర్త రాజు, వయస్సు 34 సం.లు ఇంద్యతండ, టికె తండ మరియు గుగులోతు వెంకన్న వయస్సు 48సం.లు ఇంద్యతండ, టికె తండ అను ఇద్దరు వ్యక్తులను ఆధీనంలోకి తీసుకొని వారి వద్ద నుండి 90లీటర్ల నాటు సారాయి స్వాధీన పరుచుకోవడమైనదని నెక్కొండ ఎస్సై ఎం.మహేందర్ తెలిపారు. సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనదని ఎస్సై తెలిపారు. ఎస్సైతో పాటు సిబ్బంది ఖాజా పాషా, మోహన్, చిమ్యా నాయక్‌లు ఉన్నారు.

# మత్తుకు బానిసై..భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు

**చెన్నారావుపేట,జూలై 16, ప్రభాతవార్త**

నేటి యువతరం విద్యార్థులు మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మత్తు పదార్థాలను సేవించి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు అనే అంశంపై స్థానిక జయముఖి కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అసిస్టెంట్ ఎక్సైజ్ సుపెరిండెంట్ వరంగల్ మురళీధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు



ప్రమాదంలో వుందని, ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలిపోతుందని, కొంతమంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని అన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ఎక్సైజ్ అధికారులకు 8712659016, 8712659 001, 8712658993 నంబర్లకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాల నియంత్రణ కోసం గల చట్టాల గురించి శిక్షల గురించి స్థానిక ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాస రావు, అకాడమిక్ డీన్ ఎండి హమీద పాషా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఎస్.సతీష్, ఫార్మసీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ అశ్విన్, వివిధ విభాగాల అధిపతులు కుమార్, అధ్యాపకులు ఎక్సైజ్ ఎస్సైలు శార్వాణి, రాజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## వికసించిన బ్రహ్మ కమలం

**నర్సంపేట, జూలై 16, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని వన ప్రేమి, పర్యావరణ వేత్త అయిన గోకా రామాస్వామి శాంతి వనంలో సోమవారం రాత్రి 9 గంటలకు బ్రహ్మ కమలాలు వికసించాయి. వీటి ప్రత్యేకత ఏమిటంటే తొమ్మిది గంటలకు వికసించిన కమలం మధ్యాహ్నం మూడు గంటలకు ముడుచుకుపోతుంది. మూడు సంవత్సరాల క్రితం శాంతి వనంలో నాటిన బ్రహ్మ కమలం మొక్క మంగళవారం వికసించడం చాలా ఆనందాన్ని కలిగించిందని గోకా రామస్వామి తెలియజేశారు. చాలా మంది మహిళలు దైవంగా భావించి ప్రార్థనలు చేశారు. హిమాలయాల్లో మాత్రమే జీవించే ఈ మొక్క నేడు మన ప్రాంతంలో సహితం అరుదుగా పూసి వికసించడం చాలా ఆనందదాయకమని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలి

**నర్సంపేట, జూలై 16, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలని ఏడిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు బురదల కూర్చొని నిరసన చేశారు. ఏడిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, డివైఎఫ్ఐ గడ్డమీది బాలకృష్ణ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 350 మంది విద్యార్థులు విద్య కోసం వివిధ మండలాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది విద్యను అభ్యసిస్తున్న క్రమంలో కళాశాల భవనం శిథిల వ్యవస్థలో ఉండడం వలన భయం గుప్పెట్లో ఉంటూ క్లాసులు వినే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలలో తరగతి గదిలో విద్యార్థులపై పెచ్చులు ఊడిపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అదేవిధంగా విద్యార్థి సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించగలరని సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రసాద్, రఘు, శ్రీధర్, మురళీ, ప్రవళిక, భాగ్య లక్ష్మి, రజియా, కావ్యశ్రీ, అనిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, జూలై 16, ప్రభాతవార్త**



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తొగర్రాయి పాఠశాలలో మంగళవారం సీడీ పాటను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలువేరు శ్రీనివాస్ రచించిన స్వరపరిచిన విద్యార్థి ఓ విద్యార్థి చదువులు కావాలి నీవు ప్రసిద్ది అనే పాటను ప్రారంభించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, రజిని, రఘు, స్వప్న, వేణుగోపాల్‌తో పాటు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలో రూ. 89వేల రూపాయలు జరిమాన

**-ఉపాధి సిబ్బంది బాధ్యతతో మెలగాలి**

**-సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడించిన డీఆర్డీఏ పీడి నరేష్**

*గణపురం, జూలై 16, ప్రభాతవార్త*



ఉపాధి సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా డీఆర్డీఏ పీడి నరేష్ తెలిపారు. ప్రజలందరికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్ఆర్ఈజీఎస్ పథకం పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో నిర్వహించేందుకు ప్రతి ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనుల నిర్వహణ నిధులు చెల్లింపు తదితర అంశాలపై సామాజిక తనిఖీ బృందాలచే లబ్దిదారుల నుండి వివరాలను సేకరించి గ్రామస్థాయి మండల స్థాయి ఓపెన్ ఫోరం నిర్వహించి ప్రజల సమక్షంలో అట్టి నివేదికల వివరాలను తెలపడం జరిగిందన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఎంపీడీవో భాస్కర్, పూర్వ ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి ఆధ్వర్యంలో 16వ సామాజిక తనిఖీ వివరాలపై మండల స్థాయి ఓపెన్ ఫోరం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలో చేపట్టిన రూ. 3కోట్ల రూపాయల విలువగల పనులకు సంబంధించి వారం రోజులుగా తనిఖీ బృందాలు ఆయా గ్రామాల్లో అబ్ధిదారులనుండి, పనులను ప్రత్యక్షంగా పరిశీలించి తయారుచేసిన నివేధికలపూవ అడిషనల్ పీడి వసుమతి విజిలెన్స్ అధికారి రుబేదా, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరంసింగ్, విజిలెన్స్ అధికారి రుబీనాతో కలిసి సమీక్ష జరిపారు. సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన జాబ్‌కార్డు ఉన్నవారందరికి పని కల్పించకపోవడం, పే స్లిప్పు అందరికి అందించకపోవడం, మస్టర్ల నమోదులో వ్యత్యాసాలు, హరితహారంలో మొక్కలు నాటకపోవడం, సంరక్షణ చర్యలు చేపట్టకపోవడం, పనిచేసిన వారందరికి వేతనాలు సరిగా అందించకపోవడంతోపాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వంటి పలు అంశాలు తనిఖీ బృందాలు ప్రజావేదిక ముందుంచగా సంబంధిత అధికారులపై రూ. 89వేల రూపాయలు జరిమాన విధించారు. ఈ సందర్బంగా పీడి నరేష్ మాట్లాడుతూ జాబ్ కార్డులు ఉన్న వారందరికి పని కల్పించాల్సిన బాధ్యత, చేసిన పనికి సంబంధించి కూలీల సమక్షంలో కొలతల నమోదు చేసుకోవాలని, నిర్ణయించిన సమయానికి పనులు మొదలుపెట్టి అందరూ ఒక్కసారే పని ప్రారంభించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రికార్డులు సక్రమంగా లేకుంటే సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు ఇంటికి వెళ్లాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. జరిగిన పనులను చూసి గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని,అలా కాకుండా రికార్డుల్లో నమోదు అయితే దానికి సంబంధించిన శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు వివరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పూర్తి బాధ్యతతో మెలగాలన్నారు. సోషల్ ఆడిట్ ప్రాథమిక విచారణలో రూ 89వేలు అవినీతిని గుర్తించిన జిల్లా అధికారులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి అధికారులపై జరిమానా విధించి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి, ఏపీవో రాజు టిఏలు శ్రవన్, నవ్య, దివ్య, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి ఉమ్మల్లు విజేందర్, ముక్కెర హేమంత్, శనిగరపు నవీన్, సాయిని రమేష్ కుమార్, శరత్ చంద్ర, నాగమణి, పుప్పాల శ్రీకాంత్, షఫీ అజయ్ రాకేష్ సరిత గౌతమి, సొసైటి చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిద నేని అశోక్, మాజీ సర్పంచ్ ఆలూరి కుమారస్వామి, నాయకులు తాళ్లపెల్లి భాస్కర్ రావు, ఒద్దుల అశోక్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు దూలం శ్రీదేవి, చెన్నూరు శంకర్, కుర్రి సారంగపాణి, నరసయ్య, అమృత రవి, సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*



సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులుగా భూపాలపల్లి ఏరియాకు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భూపాలపల్లి పట్టణంలో జరిగిన సమావేశంకు బందెల చందర్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా డాక్టర్ రాజేశ్వర్‌రావు, జనరల్ సెక్రటరీ నాగేశ్వర్‌రావు, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రావు, జిమ్మిడి మల్లేష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత బత్తుల వెంకటేశ్వర్లు కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా గడిపె చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా మండల శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఒరం లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా డి సంజీవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొచ్చెర్ల రవికుమార్‌లు ఎన్నికయ్యారు.

## నేడు బోనాల పండుగ

*భూపాలపల్లి, జూలై16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం కురుమ కులస్తుల ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకొని బోనాల పండుగను నిర్వహించటం జరుగుతుందని కురుమ సంఘ పెద్దలు పిక్కల సారయ్య, గుడి పూజారి కోరే సుధాకర్ తెలిపారు. పట్టణంలో కురుమ కులస్తులు హనుమాన్ దేవాలయం నుండి ఒగ్గు కళాకారులతో కలసి బస్టాండ్ సమీపంలోని బీరప్ప దేవాలయం వరకు బోనాల జాతర నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా నియోజక వర్గ ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరు అవుతుండగా కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచు రాజేందర్, కంకల మదు, కెంచు లక్ష్మణ్, అమ్మ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతం మొహర్రం..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-పీరీల వద్ద ప్రత్యేక పూజలు**

*గణపురం, జూలై 16, ప్రభాతవార్త*



కుల మతాల కతీతంగా మొహర్రం వేడుకలు జరుపు కోవడం ఆనవా యితీగా వస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ వద్ద ఏర్పాటు చేసిన పీరిల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జట్టి కట్టి పీరీలను మోస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు విడిదినేని అశోక్, చోటేమియా, వడ్లకొండ నారాయణ గౌడ్, మోటపోతుల శివశంకర్ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కటుకూరి శ్రీనివాస్, దుగ్యాల నారాయణ రావు, ఒరుగంటి కృష్ణ, దూడపాక పున్నం,జానీ, సోషల్ మీడియా కన్వీనర్ జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడుస్తాయి

*నర్సంపేట, జులై 16, ప్రభాతవార్త*



అమ్మ బాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట-4 అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎంఎసి కమిటీ సభ్యులు మరియు ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడుస్తున్నాయని ఎలాంటి ఖర్చు లేకుండా పిల్లలకు యూనిఫామ్స్ ఒక పూట భోజనం,గుడ్డు, స్నాక్స్ అందిస్తున్నామని మూడు సంవత్సరముల నుండి 5 సంవత్సరముల పిల్లల అంగన్వాడీ కేంద్రాలకు పంపడం వల్ల పిల్లలకు శారీరక, మానసిక,సాంఘీక అభివృద్ధితో పాటు ఆట పాటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాసం కరుణ, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు,ఏఎల్ఎంఎస్‌సి సభ్యురాలు క్యాతం తేజశ్రీ, అంగన్వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, ఆర్పి రజిత, ఎఎల్ఎంఎస్‌సి కమిటీ సభ్యురాలు చార్ల మౌనిక, చంకేశి అనిత, ఆశ రమ, ఎస్ఎల్ఎఫ్ సభ్యులు అడ్డగట్ల భాగ్య, కవిత, సుజిత, మానస, తహరీం, అనీసా కౌసర్, నూరుస్, పద్మ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :*

మండలంలోని ఖిలాషాపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఒక అసిస్టెంట్ కుక్‌పోస్టు ఖాళీగా ఉందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి ఎం.సునిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ కుక్‌పోస్టు ఖాళీని కాంట్రాక్టు పద్దతిన భర్తీచేయడం జరుగుతుందన్నారు. ఏడవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన రఘునాథపల్లి మండలానికి చెందిన మహిళలను ఈనెల 19న సాయంత్రం 4గంటల లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7893405035 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కొంపల్లి సరస్వతి అనుమానస్పద మృతిపై విచారణ జరిపించాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్**

*నర్సంపేట,జులై 16, ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా పెనువ హాదు మండలం దోసపాడు బిసి గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న కొంపల్లి సరస్వతి విద్యా ర్థిని అనుమానస్పద మృతి అనేక అనుమానాలకు తావు తీస్తుంది. తక్షణమే తన మృతి పై విచారణ జరిపించాలని కారకులు అయినా వారిపై చర్యలు తీసుకోవాలని మీడియాతో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ అన్నారు. విద్యార్థికి జ్వరం వచ్చిందని ఉదయం ఏడు గంటలకు సమాచారం ఇచ్చారంటూ తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జ్వరం వస్తే రెండు గంటల్లో చనిపోయింది అని చెప్పడం అంటే అనేక అనుమానాలకు తీవుతీస్తుంది. ఆరోగ్యంగానే చనిపోయిందా లేదా అక్కడ ఉన్నటువంటి మరొక ఏదైనా కారణాలు ఉన్నాయో పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్‌ని, జిఎన్ఎంని సస్పెండ్ చేసి, సరస్వతి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గేషియ ఇవ్వాలి, ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక సంవత్సరం కాలంలోనే సూర్యాపేట జిల్లాలో 8 మంది విద్యార్థులు సంక్షేమ, గురుకుల హాస్టల్‌లో చనిపోయారు. జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలన చేయకపోవడం మూలంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలు మరణాలకి కేంద్రాలుగా తయారవుతున్నాయన్నారు. సూర్యాపేట జిల్లాలోని విద్యార్థుల వరస మరణాలపై అధికార యంత్రాంగం శ్రద్ధ చూపించి మరో సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు.

# రోల్డ్‌మోడల్ మున్సిపాలిటిగా తీర్చిదిద్దాలి

**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మరిపెడ,జూలై16,ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటిని రోల్డ్‌మోడల్ మున్సిపాలిటిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ఎస్సి కమ్యూనిటి హాలులో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశానికి హాజరై ముందుకు మొక్కలు నాటారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి మరిపెడ మున్సిపాలిటిని అభివృద్ధిపథంలో నడిపించాలన్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను దుర్వినియోగం చేయకుండా ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టాలన్నారు. వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాదులు దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటి అనుమతితోనే నూతన గృహాలు నిర్మించుకోవాలని ఎవరైనా అక్రమంగా నల్లా, నూతన గృహాలు నిర్మిస్తే సహించేది లేదన్నారు. సకాలంలో ఇంటిపన్నులు, నల్లపన్నులు, వృత్తివ్యాపార లైసెన్స్‌ల ఫీజులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపాలిటి పరిధిలోని పెండింగ్ బకాయిలను తక్షణమే వసూలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న వనమహోత్సవాన్ని గ్రామ ప్రజల సహకారంతో విజయ వంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఐదు మొక్కల చొప్పున నాటి సంరక్షించినప్పుడే ప్రభుత్వం వెచ్చించిన నిధులకు సార్థకత లభిస్తుందన్నారు. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, అంకితభావంతో పనిచేసి మున్సిపాలిటి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమిషనర్ నాయిని వెంకటస్వామి, 15మంది వార్డు కౌన్సిలర్లు, నలుగురు కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

బయ్యారం,జూలై16,ప్రభాతవార్త




ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థులతో కలసి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యాతో పాటు క్రీడల్లో రాణించడానికి పీడిని నియమించాలన్నారు. అదేవిధంగా కళాశాల ఆవరణలో క్రీడా ప్రాంగాణం ఏర్పాటు చేయాలన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నా భోజనం లేకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, మేక వెంకటేష్, వికాస్, ఉదయ్, ప్రదీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లాపండుగ వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,జూలై16,ప్రభాతవార్త



మండలం లోని పర్వతగిరి, సోమ్లతండాలో మంగళవారం సీత్లపండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సతీమణి భూక్య ఉమతో కలసి ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారుల మొదటి పండుగ సీత్లాపండుగ అన్నారు. రాష్ట్రంలో 40లక్షలకు పైగా బంజారులు ఉన్నారని అన్నారు. పశువులకు గాలికుంటు వ్యాది సోకి పశువులు చనిపోతుంటే ఒక పెద్దమనిషి కలలో వచ్చి వన దేవతల్లో చిన్న ఆమె సీత్లామాత వచ్చి ఒక గొర్రెపోతుని బలిచ్చి దాని ప్రేగుల పైనుండి పశువులను దాటిచ్చి భక్తి శ్రద్ధలతో కన్నె పిల్లలు తెచ్చిన నైవేద్యాన్ని సమర్పిస్తే శాంతించి పశుసంపదను కాపాడుతాయని చెప్పడంతో అప్పటి నుండి సాంప్రదాయంగా ఈ పండుగ కొనసాగుతుందని తెలిపారు. వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య దళ్‌సింగ్, మంగ్యనాయాక్, రాంచందర్, సుజాత, అమర్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లకావత్ పద్మాబాయి, దేవిక, లక్ష్మి, సీతారామ్, రవి, బిచ్చ, మోహన్‌నాయాక్, బాలాజినాయక్, మంగిలాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రుణమాఫికి రేషన్‌కార్డు నిబంధన ఎత్తివేయాలి

కురవి,జూలై16,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేయబోతున్న రెండులక్షల రుణమాఫి నిబంధనను ఎత్తివేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి రేషన్‌కార్డులు జారీ చేయకపోవడంతో అర్హులైన అనేకమంది కుటుంబాలకు రేషన్‌కార్డులు లేవన్నారు. ప్రభుత్వం పునరాలోచించి రేషన్‌కార్డు నిబంధనను ఎత్తివేయాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## బస్టాండ్‌లో సీసీరోడ్డు నిర్మించాలి

కురవి,జూలై16,ప్రభాతవార్త




మండలకేంద్రంలోని నూతన బస్టాండ్‌లో సిసిరోడ్డు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు కోరారు. మంగళవారం విద్యార్థులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు. బస్టాండ్‌లో విద్యార్థులకు, సామాన్య ప్రజలకు కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాటు చేయాలని అన్నారు. సంఘం మండల అధ్యక్షుడు వీరేందర్, నాయకులు మహేష్, వినయ్, శరత్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించాలి

**-2వరోజుకు చేరుకున్న ఐద్వ నిరహారదీక్ష**

గార్ల, జులై16 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని ఆసుపత్రి ఎదుట నిరహారదీక్ష చేపట్టి ఆందోళనలు చేస్తున్నా ఉన్నతాధికారులు స్పందించడం లేదని, సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ అద్వైతకుమార్ స్పందించాలని ఐద్వ జిల్లా అద్యక్షురాలు కందునూరి కవిత, మండల కార్యదర్శి అలవాల సత్యవతి,లు డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరుతు ఐద్వ ఆద్వర్యంలో చేపట్టిన నిరహారదీక్ష మంగళవారానికి రెండవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతు వర్షాకాలం కావడం మండల పరిధిలో ఇప్పటికే గ్రామాలో సీజనల్ వ్యాధులు ప్రబలి జ్వరాలభారిన పడ్డారని సరియైన వైద్యసిబ్బంది లేకపోవడంతో గిరిజన ప్రజలు ప్రవేటు వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉంటు ఇటు ప్రభుత్వవైద్యం అందక ఆందోళన చెందుతున్నారన్నారు. వైద్యుల బదిలీ పక్రీయ ముగిసేలోపు కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆసుపత్రిని సందర్శించి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని, మహిళా వైద్యురాలిని నియమించి ఆదుకోవాలని కోరారు. ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, ఐద్వ మండల అద్యక్షురాలు మల్లెల నాగమణి, మాజిఎంపిటిసి వంగూరి పద్మ, నాయకులు సిహెచ్ మౌనిక, తాళ్ళపల్లి రమా, నాగమణి, పద్మ, ఝాన్సి, జ్యోతి, మరియమ్మ, వాణి, అనూష, లక్ష్మి, యశోద, తదితరులున్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న**

మరిపెడ,జూలై16,ప్రభాతవార్త




పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికులకు వేతన చట్టాలను సవరించి రోజు కూలి రూ.600ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలో కూలీలతో ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిననాటి నుండి పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. దీంతో నిరుపేద కూలీలు వాటిని కొనుగోలు చేయలేక అర్ధాకలితో జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో సంవత్సరంలో 80నుండి 100రోజులు కూడా పనిదోరుకడం లేదన్నారు. యాంత్రీకరణ వలన పనిదినాలు పడిపోయాయని విద్య, వైద్య ఖర్చులు భరించలేని బారంగా మారాయన్నారు. కనీస వేతనాల అమలుకై లేబర్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లు గ్రామాల్లో టామ్‌టామ్ వేసి విస్తృత ప్రచారం చేసి కనీస వేతనాలు అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతచారి, మస్తాన్, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహాన్ని మరిపెడలో ఏర్పాటు చేయాలి

మరిపెడ,జూలై16,ప్రభాతవార్త

మరిపెడలో ఉన్న బాలికల వసతిగృహాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తరలించడం సరికాదని మరిపెడలోనే ఏర్పాటు చేయాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు కోరారు. మంగళవారం ఈ మేరకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ మరిపెడ ఎస్టి బాయ్స్ కాలేజ్ నూతన భవనం ఏర్పాటు ప్రారంభానికి నోచుకోలేదన్నారు. మండలకేంద్రంలో మోడల్ గర్ల్స్ కాలేజి హాస్టల్ భవనం ఉన్నప్పటికీ ప్రారంభించకపోవడంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నా భోజనాన్ని అమలు చేయాలన్నారు. విద్యార్థులకు అనుగుణంగా మారుమూల గ్రామాల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అద్దెభవనంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలకు సొంతభవనం ఉన్నప్పటికీ ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం అన్నారు. పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏకోపాద్యాయ పాలన మరిపెడ మండలంలో కొనసాగుతుందని వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. సమయపాలన పాటించకపోవడంతో మారుమూల తండాలు, గ్రామాల్లోని విద్యార్థులకు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రత్యేక చొరవ తీసుకొని సమయపాలన పాటించని ఉపాద్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సంఘం నాయకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# ముదిరాజ్‌లను బిసి ఏ జాబితాలో చేర్చాలి



తొర్రూరు,జులై 16,ప్రభాతవార్త

ముదిరాజ్ లను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొత్తూరు రమేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కే ంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉన్నామని వాపోయారు. మా జనాభాలో కొంతమంది మత్స్యకార వృత్తి,తోటల పెంపకం ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని,ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో దుర్భరమైన పరిస్థితులలో తమ జీవరాన్ని కొనసాగిస్తూ సమాజంలో సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాలలో అత్యంత తక్కువ స్థాయిలో ఉన్నామన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. తెలంగాణా ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య,జిల్లా నాయకులు గుండా వెంకన్న, లింగాల పిచ్చయ్య,వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు శంకరబోయిన యాకన్న, పులుగుజ్జా రాంచంద్రు,బల్ల ప్రభాకర్, కొండా వెంకన్న, కొండ ఉపేందర్,కుంట రమేష్, సాంబయ్య, ఐలయ్య,చింటూ రశరథం, కాగితం యాకయ్య,కుంట రమేష్ కనుకుక్కట్ల ఉప్పాలస్వామి,రెడ్డిబోయిన రాము,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా బందు మహేందర్

తొర్రూరు,జులై 16,ప్రభాతవార్త

సిపిఐ మండల కార్యదర్శిగా బందు మహేందర్ సహాయ కార్యదర్శిగా పేర బోయిన కిరణ్ కుమార్‌లను ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి రాష్ట్ర నాయకులు తమ్మర విశ్వేశ్వరరావు తెలిపారు. సోమవారం డివిజన్ కే ంద్రంలోని లయన్స్ భవన్‌లో జరిగిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కార్యదర్శిగా సహాయ కార్యదర్శిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరమని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్మికుల ప్రజా సమస్యల పైన ప్రత్యేక పోరాటాలు నిర్వహిస్తామని స్థానిక,రాష్ట్ర,జాతీయ పిలుపుల మేరకు పని చేస్తూ ప్రజా పోరాటాలలో ముందుంటామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మా ఎన్నికకు సహకరించిన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గీతా కార్మికునికి తీవ్రగాయాలు

### తాటిచెట్టు పైనుండి జారిపడ్డ వైనం

ఇనుగుర్తి,జూలై 16, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన గీతాకార్మికుడు వేములు చిన్న యాదగిరి తాటిచెట్టు పైనుండి జారిపడటంతో తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు యాదగిరి వృత్తి నిర్వాహణలో బాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాధవశాత్తు కింద జారిపడటంతో చికిత్స నిమిత్తం 108వాహనంలో జిల్లా కేంద్రంలోని ఏరియా అస్పత్రికి తరలించారు. కాగ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వం

ఇనుగుర్తి,జూలై 16, ప్రభాతవార్త



రైతులకు రైతు బంధు ఇవ్వకుండా కమిటీలు,చర్చల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎన్నికల నేపద్యంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినహామీలను అమలు పర్యకుండ కాలయాపన చేస్తుందని,పిన్షన్లను డబుల్ ఇస్తామని ఇవ్వలేదని,రైతు బంధు ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. ఎన్నికల హామీల్లో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు 2018నుడి 2023 వరకు కటాఫ్ పెట్టడం,రేషన్‌కార్డు ప్రమాణీకరంగా తీసుకోవడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు? ఇప్పటికైన ప్రభుత్వం హామీలను గుర్తుకు తెచ్చుకుని ఏలాంటి కండీషన్లు లేకుండా రుణమాఫీ,రైతు బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## మానుకోట బిడ్డ దాశరథిని స్మరించుకుందాం

చిన్నగూడురు,జూలై16,ప్రభాతవార్త



మన మానుకోట బిడ్డ దాశరథిని స్మరించుకుందామని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన దాశరథి శతజయంతి ఉత్సవ కమిటీలో పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 22న దాశరథి శతజయంతి సందర్భంగా దాశరథి పురిటిగడ్డ చిన్నగూడూరు నుండి ఉత్సవాలను ప్రారంభించాలన్నారు. మొదటగా మండలకేంద్రంలోని దాశరథి విగ్రహానికి పూలమాల వేసి 200బైక్‌లతో జిల్లాకేంద్రానికి ర్యాలీగా వెళ్లి కవిసమ్మెళనంలో పాల్గొనాలన్నారు. ఈ ఉత్సవాలకు కవి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, కవి నందిని సిద్దార్థరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరహత్‌అలీ, అభిమానులు, కళాకారులు పాల్గొంటున్నందున పార్టీలకతీతంగా అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం దాశరథి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గునిగంటి కమలాకర్, సభ్యులుగా లక్ష్మణ్, మోహన్, శంకరయ్య, నర్సయ్య, నారాయణ, బ్రహ్మం, సోమన్న, అనిల్ తదితరులను ఎన్నుకున్నారు. మహబూబాబాద్ మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ ఎడ్ల వేణు, కన్నా, వీరన్న, ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, జులై16 ప్రభాతవార్త:

కీసర నారాయణరెడ్డి, లక్ష్మీదేవిల జ్ఞాపకార్థం ఖమ్మంలోని మమత జనరల్, సూపర్ స్పెషాలిటి హస్పిటల్ డైరక్టర్ పువ్వాడ నరేన్ ఆద్వర్యంలో నేడు బుధవారం మండల పరిధి పుల్లూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉదయం 9.30గం.ల నుండి 2గం.ల వరకు నిర్వహించే ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేన్ ఒకప్రకటనలో కోరారు. ఈవైద్యశిభిరంలో సాధారణ వైద్యవిభ్భాగం, సాధారణ శస్త్రచికిత్స విభాగం, కీళ్ళ, ఎముకల విభాగం, కంటి:స్త్ర చికిత్సా విభాగం, గర్భిణి, స్త్రీలకు సంబందించిన వ్యాధుల విభాగం, చిన్నపిల్లల వైద్యవిభాగం పాల్గొంటారని, సాధారణ ఆపరేషన్లు, వరిబాజం, గిలక, హెర్నియా, కడుపులోనికణుతులు. శరీరంపై కణుతులు, థైరాయిడ్ఆపరేషన్లు, స్త్రీలకు సంబందించిన హిస్ట్రెక్టమి, సాధారణ కాన్పులు, సిజేరియన్ ఆపరేషన్లు, కంటిశస్త్రచికిత్స శుక్లా ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు అవసరమైన వారికి మమత హస్పిటల్‌లో పూర్తిగా ఉచితంగా చేయబడునని సూచించారు. ఆపరేషన్లు చేయించుకోదలచిన వారు దుస్తులు, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీకార్డు తమవెంట తీసుకొని రాగలని పెర్కొన్నారు.




## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు : ఎస్సై

నర్సింహులపేట,జూలై 16, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనల మేరకు మండలంలోని ఆకేరువాగు ప్రాంతమైన రామన్నగూడెం,ముంగిమడుగు,కౌంసల్యదేవిపల్లి,అక్కిరాల నుండి ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై గుండ్రాతి సతీష్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలుకరులతో మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఉంటే తప్ప,ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముదిరాజుల హామీలు అమలు పర్చాలి

నర్సింహులపేట,జూలై 16, ప్రభాతవార్త



ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయహస్తం హామీలను అమలు పర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్ల సహాదేవ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో డిటి సంజీవకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏలో చేర్చాలని,తెలంగాణ మత్స్య అభివృద్ధికోసం కోఆఫరేషన్ పెడరేషన్‌కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మెన్,పాలక మండలి నియమించాలని,50సంవత్సరాల నిండిన చేనేత కార్మీకులకు ఇచ్చినట్లుగానే మత్స్య కార్మీకులకు అసరా పెన్షన్లు ఇవ్వాలని రాజకీయ పదవుల్లో అవకాశం కల్పించాలిని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ పంజ వెంకన్న,మండల అధ్యక్షులు మంద వెంకన్న,ఉపాధ్యక్షులు రావుల శ్రీను, సంఘం బాద్యులు పంజ నరేష్,రామ్మూర్తి,జొన్నగడ్డ యాకయ్య, నాగన్న, వీరయ్య,మంద రాజు, ఉప్పలయ్య,కృష్ణ,శ్రీను,వీరన్న,చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నర్సింహులపేట,జూలై 16, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని పార్టీ జిల్లా నాయకులు వెన్నం రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయ న మాట్లాడుతూ....సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు ప్రయాణం,2వందల యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.5వందలకే గ్యాస్‌తోపాటు నేడు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,రైతు భరోసా వంటివి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రేస్‌కు సాద్యమౌతుందన్నారు.

# కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

కేసముద్రం/కేసముద్రం రూరల్,జూలై16,(ప్రభాతవార్త)

కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఊడుగుల ఉప్పలయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదేగ్రామానికి చెందిన జనగాం రామాచారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు 50కేజీల చొప్పున బియ్యం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారికి తప్పకుండా అందేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, బండారు దయాకర్, సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, కురెల్లి సతీష్, సామల నర్సయ్య, వీరేందర్, కళాధర్,



నరేటి కొమురయ్య, వెంకన్న, దాసు, హైదర్, యాకన్న, ఉప్పలయ్య, వెంకన్న, కళ్యాణ్, కరుణాకర్, రాజేందర్, శ్రావణ్, రవి, అనిల్ తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన మిత్తింటి రమేష్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆర్థికసాయమందించారు. పార్టీ టౌన్ అధ్యక్షుడు రావుల మురళి తండ్రి సంవత్సరీక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

కొత్తగూడ, జులై 16, (ప్రభాతవార్త)

యువత చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని కోల్పోవద్దని గూడూరు సిఐ బాబురావు అన్నారు. ఆయన మంగళవారం కొత్తగూడ మండలంలోని దొరవారివేంపల్లి, కర్లగండి గ్రామాలకు వెళ్లి అక్కడ ప్రజల యొక్క యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల యువకులకు వాలీబాల్ కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత, ప్రజల రక్షణ, భద్రత గురించి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రజలతో మమేకమైతూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు ముందుకు వేయడం జరుగుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి



ఉద్యోగాలు సంపాదించుకోవాలని,చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని యువతకు తెలిపారు.గంజాయి,మద్యం,పేకాట,ఇతర అసాంఘిక కార్యక్రమాల జోలికి పోయి యువత తమ బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని సూచించారు.ఆయన వెంట కొత్తగూడ ఎస్సై దిలీప్,గంగారం ఎస్సై రవికుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పశు వైద్యం అందని దైన్యం

## పశు వైద్యం అందని దైన్యం

## -పిలిచినా పలకరు... పలికినా రాలేరు...

పరకాల- (ప్రభాతవార్త):

పశువులకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని ఇప్పటి బిఆర్ఎస్ సర్కార్ కల్పించింది. అందు కోసం పెద్ద ఎత్తున నిధులను వెచ్చించి గ్రామీణ ప్రాంతాల్లో పశు ప్రాణాలకు భద్రత కల్పించేలా సంచార పశు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే క్షేత్ర స్థాయిలో కొంత మంది సిబ్బంది ఆ దిశగా పశువులకు వైద్య సేవలు అందించలేకపోతున్నారు. టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసినా సకాలంలో ఆయా ప్రాంతాలకు చేరుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో అయితే ఫోన్ చేసినా పలికే పరిస్థితి కనిపించడం లేదు. అసలు పాడి రైతులకు వెటర్నరి అంబులెన్స్‌లను ఉన్న సంగతి కూడా చాలా మందికి ఇప్పటి వరకు తెలియదంటే సంచార పశువైద్య సేవలపై సంబంధిత అధికారులు ఏ మేరకు ప్రచారం చేపట్టారో, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టారో స్పష్టంగా అర్థమవుతుంది. పరకాల నియోజకవర్గానికి ఆధునిక హంగులతో రూపొందించిన వెటర్నరి అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్న సంగతి చాలా మంది పాడి రైతులకు తెలియకపోవడంతో కొన్ని సందర్భాలల్లో పశువులను సమీప పశు వైద్యశాలకు తీసుకెళ్లాల్సి వస్తోంది. అందుకోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో పశువుల ప్రాణాలు కూడా పోతున్నాయి. అయితే సంబంధిత శాఖ అధికారులు, ఆయా ప్రాంతాల్లో ఉండే వెటర్నరి క్షేత్రస్థాయి సిబ్బంది సంచార పశువైద్యసేవల పట్ల ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా సేవలను అందించేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

-పల్లెల్లో కనిపించని... సంచార పశువైద్యసేవలు....

గ్రామీణ ప్రాంతాల్లో చూద్దామన్న కొన్ని గ్రామాల్లో సంచార పశువైద్య సేవలు కనిపించడం లేదు. అనారోగ్యంతో బాధపడుతున్న పశువుల వద్దకు వెళ్లితే తక్షణమే వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సంచార వైద్య సేవలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందుకోసం ప్రతి అంబులెన్స్‌లో ఒక పశువైద్యుడు, వెటన్నరి డిప్లమా చేసిన ఒక సహాయకుడు, అటెండర్‌ను నియమించింది. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు 20రకాల జబ్బులకు సంబంధించి పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా అంబులెన్స్‌లోనే కొన్ని పరికరాలను కూడా ఏర్పాటు చేసింది. అలాగే కొన్ని రకాల మందులను కూడా వాహనంలో ఉండేలా నిధులను కూడా కేటాయించింది. ఇన్ని సౌకర్యాలను కల్పిస్తున్నా పల్లెల్లో మాత్రం అక్కడక్కడ తప్పితే పూర్తి స్థాయిలో సంచార వైద్య సేవలు అందుబాటులోకి రాలేదన్న ఆవేదన పలువురు పాడి రైతుల్లో వ్యక్తమవుతోంది.

1962 టోల్‌ఫ్రీ నెంబర్‌పై అవగాహన...

మూగజీవాలు అనారోగ్యానికి గురైనప్పుడు తక్షణమే పాడి రైతు పశువైద్యులకు సమాచారం అందించేలా 1962 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. పై నెంబర్‌కు ఫోన్ చేసి రైతు పేరు, గ్రామం, మండలం పేరు చెప్పి సమస్యను వివరిస్తే వెంటనే సంచార పశు వైద్య సేవలందించాలి. అందుకోసం తక్షణమే సమాచారం అందేలా చేశారు. టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందగానే వెంటనే ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న అంబులెన్స్ ఫోన్ చేసిన గ్రామానికి చేరుకుని సంబంధిత పశువులకు అవసరం అయిన వైద్యాన్ని అందించాలి. ఏవైన పరీక్షలు చేయాల్సి వచ్చినా అంబులెన్స్‌లోనే అందుకు సంబంధించిన పరికరాలు కూడా ఉన్నాయి. ఆరోగ్య సమస్య పెద్దదైతే ప్రాథమిక చికిత్స అందించి సమీపంలోని పశు వైద్యశాలకు మూగజీవాలను పంపే ఏర్పాట్లు చేయాలి. అయితే అన్ని రకాల పశు వైద్య సేవలు అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ కనీసం రైతుల్లో 50శాతం మందికి కూడా టోల్‌ఫ్రీ నెంబర్‌పై అవగాహణ లేకపోవడంతో చాలా మంది ఆ సేవలను ఉపయోగించుకోలేకపోతున్నారు. పాడి రైతులకు అవగాహన కల్పించేలా సంబంధిత పశు వైద్య సిబ్బంది కూడా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడం కూడా ప్రధాన కారణంగా కనిపిస్తోంది.




# నేరాలు-దారుణాలు

## గుడుంబా స్థావరాలపై దాడులు

### -ఎక్సైజ్ సిఐ చిరంజీవి

మహబూబాబాద్,జూలై16,(ప్రభాతవార్త)



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుడుంబా స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు. ఈ మేరకు బోడగుట్టతండా, జమాండ్లపల్లి, చంద్యాతండా, తట్టుపల్లి, తెల్లబండతండా గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. 18లీటర్ల సారాయితోపాటు నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. డోర్నకల్ మండలం తెల్లబండా తండాకు చెందిన జాటోతు లక్ష్మణ్, కురవి మండలం చంద్యాతండాకు చెందిన భూక్య రాజు, బొడగుట్టతండాకు చెందిన భూక్య మల్సూర్, భూక్య నరేష్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. తండాల్లో ఎవరైనా గుడుంబా కాచినా, విక్రయించిన వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

గూడూరు, జూలై 16, (ప్రభాతవార్త)



గిరిజన సంక్షేమశాఖలో పని చేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది బదిలీల ప్రక్రియను ప్రభుత్వం తొలిసారిగా ఆన్‌లైన్ విధానం ద్వారా అమలు చేస్తున్నందున సందేహాల నివృత్తి కొరకు హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు వారు మంగళవారం మానుకోట జిల్లా గిరిజన సంక్షేమాధికారి మంకిడి ఎర్రయ్యను కలిసి వినతిపత్రం అందజేసారు. బదిలీల ప్రక్రియలో వెబ్ ఆప్షన్ పద్దతి అవలంబించడం వల్ల ఉపాధ్యాయులకు సాంకేతిక సమస్యలు, సందేహాలు కలుగుతున్నాయన్నారు. ఇందుకొరకు ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులతో హెల్ప్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎటిఎ జిల్లా అధ్యక్షుడు పెనక ప్రభాకర్, ముయ్యబోయిన వెంకన్న, రేగ పాపారావు ఉన్నారు.

## గంజాయి నిందితుడికి జైలుశిక్ష

కేసముద్రం, జూలై 16, (ప్రభాతవార్త)

గంజాయి కేసులో నిందితుడికి మహబూబాబాద్ జిల్లా జడ్జి పి చంద్రశేఖరప్రసాద్ పదిన్నర సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించినట్లు కేసముద్రం ఎస్ఐ వంశీధర్ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులకు మంగళవారం సంబంధిత వివరాలను వెల్లడించారు. గత సంవత్సరం అక్టోబర్ 16న అప్పటి ఎస్ఐ తిరుపతి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఒడిస్సా రాష్ట్రంలోని గాజం జిల్లా షేరగడ గ్రామానికి చెందిన రంజిత్‌కుమార్ ప్రధన్ అనే వ్యక్తి 16 కిలోల గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డాడని, దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారని తెలిపారు. ఇట్టి కేసులో మంగళవారం జిల్లా జడ్జి పి చంద్రశేఖరప్రసాద్ నిందితుడైన రంజిత్‌కుమార్ ప్రధన్‌కు పదిన్నర సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ తెలిపారు.

# మానుకోటను పైలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్,జూలై16,ప్రభాతవార్త*

పైలేరియా రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దుటకు అందరి సహకారం అవసరమని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ భవనంలో జాతీయ పైలేరియా నియంత్రణలో భాగంగా బోధవ్యాది నివారణ కొరకు వైద్యాధికారులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైలేరియా ముఖ్యంగా మురికి నీటిలో పెరిగే క్యూలెక్స్ దోమ వల్ల ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంద న్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మురుగునీరు నిల్వ ఉండ కుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించి దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. పైలేరియా వ్యాదిని నియంత్రించ డానికి తప్పనిసరిగా డిఈసి మాత్రలు మింగించాలని అన్నారు. మాస్‌డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ శిక్షణను జిల్లాలోని కోమట్లగూడెం, గంగారం, కొత్తగూడ, బయ్యారం, ముల్కనూరు, గందంపల్లి పిహెచ్‌సిల పరిధిలోని వైద్యాధికారులకు, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్లకు, హెచ్‌ఈవోస్, సూపర్‌వైజర్స్, ఎంఎల్‌హెచ్‌పిలకు ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ మద్యకాలంలో సర్వేల ఆధారంగా పైలేరియా వ్యాదికి కారణమైన మైక్రోపైలేరియా ఆనవాళ్లను ఐదు సంవత్సరాల పిల్లల్లో గుర్తించడం జరిగిందని జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం పరిధిలో ప్రతి గ్రామంలో ఆగస్టు 10నుండి 25తేది మద్యలో డిఈసి మాత్రలు, ఆల్బెండజోల్, ఐవర్ మెట్రిన్ మాత్రలను మింగించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ మాత్రలను రెండు సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, దీర్ఘకాలిక వ్యాదులు ఉన్న వారికి ఇవ్వకూడదని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జోనల్ పైలేరియా ఆఫీసర్ డాక్టర్ సునిల్‌కుమార్ వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళిధర్, డాక్టర్ నాగేశ్వర్‌రావు, మలేరియా డిప్యూటి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నాగయ్య, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ శిరీష, పురుషోత్తం, కెవి రాజు, గీత, వడ్డెబోయిన శ్రీనివాస్, ఫహీముద్దిన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణాకు ఖాకీల కళ్లెం

మొదటి పేజి తరువాయి

ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడగగా సుర్ణో లక్ష్మణ్, తక్రి నరేష్ అని తెలిపారు. వారిని తనికి చేయగా, సుమారు 5.097 కేజీలు (5 కేజీల 97 గ్రాములు) గంజాయి దొరికింది. అక్రంగా డబ్బు సంపాదించి వారి ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు అప్పుడప్పుడు గంజాయి అధిక ధరకు అమ్మేవారు అని తెలిపారు. వీరిరువురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలియజేశారు. పట్టుబడ్డ నిందితులు సుర్ణో లక్ష్మణ్ (23 సం.) గాంధీనగర్, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాసి తక్షి నరేష్ (28 సం.) గాంధీనగర్, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులని తెలిపారు. నిందితులు  నుండి స్వాధీనం చేసుకున్న 5 కేజీల 97 గ్రాముల గంజాయి విలువ 1,26,975 రూపాయలు ఉంటుందని పోలీసులు



తెలిపారు. యువత చెడువ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని సిఐ బండారు కుమార్ తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారానైన పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోపయ్యంగా ఉంచుతామన్నారు. గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ బండారు కుమార్ తెలిపారు.

# ప్రాణకోటికి జీవనాధారం మొక్కలు

## - వాటి పరిరక్షణకై బాధ్యత తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూలై 16 ప్రభాతవార్త :*

ప్రాణకోటికి జీవనాధారమైన మొక్కలను నాటి వాటి పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) పింకేష్‌కుమార్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మొక్కలు నాటారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రతీఒక్కరు ముందుండాలన్నారు. మొక్కలు ప్రాణకోటికి జీవనాధారమని ప్రతీ ఒక్కరికి తెలియచేస్తూ మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణకోసం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను



అధిగ మించేందుకు గాను ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తూ వాటిని నాటింపచేసి సంరక్షించేలా శ్రద్ద తీసుకోవాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీని పచ్చదనంతో అందంగా తీర్చిదిద్దాలని, చూపరులను ఆకట్టుకునే విధంగా పూలమొక్కలు నాటింపచేయాలని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎంఅండ్ హెచ్‌ఓ

*రఘునాథపల్లి, జూలై 16 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని పీహెచ్‌సీ ని డీఎం అండ్ హెచ్‌ఓ జయరాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన ఆస్పత్రుల్లో సదుపాయాలు, ల్యాబ్, పరిసరాలను హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో ప్రజలు రోగాలబారిన పడుతారని వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నాణ్యమైన మందులను సరఫరా చేస్తుందని, దీనికి అనుగుణంగా రోగులకు వైద్యసేవలు అందించా లన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్యసేవలు అందించి ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యపెంచాలని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యా ధికారి కమలహాసన్, విష్ణువర్ధన్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# సీనియారిటీ ప్రాతిపదికన బదిలీలు

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సీనియారిటీ ప్రాతిపదికన జిల్లా పరిధిలోకి వచ్చే పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఐడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిధిలోకి వచ్చే జూనియర్ అసిస్టెంట్, టైపిస్టులు, కార్యాలయ సబార్డినేట్ల బదిలీల ప్రక్రియకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లా పరిధిలోకి వచ్చే పోస్టు లకు బదిలీలు చేయాల్సి ఉన్నందున ఆయా శాఖల అధికారులు అంద చేసిన జాబితా మేరకు ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న వివిధ శాఖల్లో పని చేసే జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, కార్యాలయ సబార్డినేట్లు ఇచ్చిన ఆప్షన్ మేరకు కోరుకున్న స్థానాలకు పారదర్శకంగా బదిలీలు చేయడం జరుగుతుందన్నారు. ఈ రోజు నిర్వహించిన కౌన్సిలింగ్‌కు అందుబాటులో లేని సిబ్బంది ఈ నెల 18వ తేదిన మరోసారి కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆయన సూచించారు. ఆయా శాఖల అధికారులు వారి కార్యాలయ సిబ్బంది 28వ తేది గురువారం నిర్వహించనున్న కౌన్సిలింగ్‌కు తప్పని సరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి కౌన్సిలింగ్ సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలి

## -అధనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతి

*మహబూబాబాద్,జూలై16,ప్రభాతవార్త*



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అనుబంధ సంస్థ అయిన మార్కెట్ కమిటీలో బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ కోరారు. మార్కెట్ ఉద్యో గులను ఉమ్మడి జిల్లాలోనే బదిలీలు నిర్వహించాలని కోర్టు నుండి తీసు కొచ్చిన స్టేను మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌కు అందజేశారు. సానుకూలంగా స్పందించిన అధనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్‌కు స్టేను అందజేసి వారి సూచనలు, సలహాల మేరకే బదిలీలు నిర్వహిస్తామని తెలిపినట్లు చెప్పారు. వారి వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి పి.సంతోష్ కుమార్, కేసముద్రం కార్యదర్శి అమర్ లింగేశ్వర్, తొర్రూరు కార్యదర్శి నిరంజన్, రాజేంద్రప్రసాద్, ఎస్.రమేష్, మహబూబాబాద్ పర్యవేక్షకులు పి.రమేష్, ఎం.రమేష్, జూనియర్ పర్యవేక్షకులు ఎన్.ఇందిరా, సిబ్బంది కుమారస్వామి, లలిత, ఐలయ్య, తదితరులు ఉన్నారు.

# ఏజిపిని సన్మానించిన మసీదు కమిటీ

*పరకాల,జులై 16, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని మసీదు కమిటీ ఏజిపిగా నియమితులైన మహమ్మద్ సాబీర్‌ను మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసోద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ సాబీర్‌కి ఏజిపి నియాయకానికి సహకరించిన పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ ప్రధాన కార్యదర్శి బాబా, ఉపాధ్యక్షుడు తాజోద్దీన్, సెక్రటరీ అజ్మాతుల్లా షరీఫ్, కమిటీ సభ్యులు యాకుబ్, బషిరోద్దిన్, హైమద్ రజా, ఇమ్రాన్, అజారోద్దిన్, ముస్లిం పెద్దలు అల్‌హజ్, మహమ్మద్ యాకుబ్ అలీ, రంజాన్ అలీ, హాజీ, సాధిక్, అజిజ్, శౌకత్, అశ్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

**- ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్**

**- ఉస్మానియాలో జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించిన ఫెడరేషన్**

**- భారీ ఎత్తున సభ్యత్వ సేకరణ**

**- సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ నేతృత్వంలో 50 మంది వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్‌లో చేరిక**

*హనుమకొండ, జులై 16, ప్రభాతవార్త :*
వరంగల్ జిల్లా పరిధిలోని జర్నలిస్టులందరికీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) అండగా ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివిరాజు గౌడ్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆదర్శ లా కాలేజీలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ దామెర రాజేందర్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది జర్నలిస్టులు ఫెడరేషన్‌లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టీవిరాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే వరంగల్ ప్రెస్ క్లబ్‌లో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఏర్పాటుచేసిన సిక్స్‌మెన్ కమిటీ త్వరగా చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇంటి నివేశన స్థలాలు పంపిణీ చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిస్ట్ పై దాడిని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

**- ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుంచు ఐలయ్య**

ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుంచు ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విలేకరులతో పాటు, పట్టణ స్థాయి జర్నలిస్టులందరి సంక్షేమానికి ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా యూనియన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పనిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు కృషి చేయాలి.

**- సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్**

ఈ సమావేశంలో సుమారు 50 మంది వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లో చేరారు. సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు ఫెడరేషన్ కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ వేదికగా నిలువాలన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి కృషి చేయాలని వర్కింగ్ జర్నలిస్టులపై జరిగే దాడులపై ఫెడరేషన్ తగు విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

**ఫెడరేషన్‌ను బలోపేతం చేయాలి :**

**- ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గోపాల్**

జిల్లాలో ఫెడరేషన్ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఫెడరేషన్‌ను విస్తృతం పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాయింట్ సెక్రెటరీ మండ రాజేష్, జీనియర్ జర్నలిస్ట్‌లు తోటకూరి రాండాస్, మరుట్ల శంకర్, సుమన్, సురేష్, డి.రవీందర్, హనుమకొండ సాగర్, శ్రీనివాస్, నితిన్, భిక్షపతి, అమ్జద్, సతీష్, కార్తీక్, చంద్రమౌళి, సుధాకర్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం అమలులో ఆర్టీసి అధికారుల ఇక్కట్లు, ఉద్యోగుల ఇబ్బందులు

**-పథకం అమలులో చిత్తశుద్ధి లోపించిన ప్రభుత్వ విధానం**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*
గత సంవత్సరం డిసెంబర్ నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామి ఇచ్చిన విధంగా మేనిఫెస్టోలోని ఆరు పథకాలలో ఒకటైన మహాలక్ష్మి పథకం అటు ఆర్టీసీ అధికారులను ఇటు ఉద్యోగులను ముప్పుతిప్పలు పెడుతోంది. ఈ పథకం ప్రవేశపెట్టే ముందు దూరదృష్టితో వ్యవహరించకుండా ఎలాంటి కమిటీ వేయకుండా, లోతుగా అధ్యాయనం చేయకుండా, కనీసం లోటుపాట్లను పరిశీలించకుండా హడావిడిగా పథకం ప్రారంభించి ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు అధికారులను- ఆర్టీసీ కార్మికులను మరింతగా కష్టాల కూడలిలోకి నెట్టేసింది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మాత్రం ఈ పథకం అమలులో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తూ ఒక కమిటీని వేసి కొత్త బస్సుల కొనుగోలు- ఉద్యోగుల రిక్రూట్మెంట్ తరువాత అమలు చేయాలని ఆలోచిస్తోంది. పథకం ప్రవేశపెట్టే ముందు ముఖ్యమైన రెండు అంశాలను ఈ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. పథకానికి సరిపడా కొత్త బస్సులు కొనుగోలు చేయకపోవడం, రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల స్థానంలో కొత్త ఉద్యోగులను తీసుకోకపోవడం. ఈ రెండు అంశాలను ప్రభుత్వం పరిష్కరించి ఉంటే ఈ రోజు ప్రజలు, ఆర్టీసీ అధికారులు కార్మికులు ఈ నరకయాతన పడకుండా పథకం విజయవంతంగా అమలయ్యి ఉండేది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి ముందు చూపు లేకుండా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం అందులో ఎలాంటి షరతులు లేకుండా మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం అందులో ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ ఉచితం అనే సరికి ఇసుక వేస్తే రాలనంతగా, గ్రామాల నుండి పట్టణాలకు మరియు పర్యాటక ప్రాంతాలకు గుంపులు- గుంపులుగా, గ్రూపులు,




గ్రూపులుగా మహిళలు ఎక్కడం, ఉచిత పథకానికి ముందు ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించిన మహిళా ఉద్యోగులు కూడా బస్సులు ఎక్కడంతో బస్సు సీటింగ్ కెపాసిటీకి రెట్టింపు స్థాయికి పైగా 100 నుండి 130 మంది వరకు ఎక్కుతున్నారు. దీంతో ఆర్డినరీ పరిస్థితి ఏర్పడింది. దాంతో పురుష ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో ఎక్కుతున్నారు. కొంత మంది మహిళలు పని ఉన్నా లేకున్నా చిన్న చిన్న పనులకు కూడా ఎక్కడపడితే అక్కడ బస్సులు ఆపి ఎక్కడం వలన, రెట్టింపు స్థాయికి పైగా ప్రయాణికుల సంఖ్య ఉండడం వల్ల ఇటు బస్సు నడుపలేక డ్రైవర్లు, అటు టికెట్లు సరిగ్గా ఇవ్వలేక కండక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్కువ దూరం ప్రయాణించే మహిళలు ఆర్డీనరీ బస్సులలో కాకుండా ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఎక్కుతూ మార్గమధ్యంలో కూడా ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపాలని ఒత్తిడి చేస్తూ గొడవకు దిగుతున్నారు. దీనిపై ఆర్టీసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్ పత్రికా ప్రకటన చేసినప్పటికి మహిళలు పట్టించుకోవడం లేదు. ఆర్టీసి అధికారులు మాత్రం మాకేందుకులే అనే విధంగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ పథకం అమలులో అటు అధికార యంత్రాంగం ఇటు కార్మికులు అధిక ఒత్తిడికి లోనై సరిగ్గా విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడింది. అధిక రద్దీతో ఉన్న బస్సుల్లో జీరో టికెట్లు ఇష్యూ చేయడంలో, టీమ్ మిషన్లలో ఉన్న లోపాల కారణంగా వచ్చిన ఇబ్బందుల వలన చాలా మంది కండక్టర్లను జాబ్ సెక్యూరిటీ గైడులైన్స్ ను కూడా పరిగణలోకి తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా కండక్టర్లను సస్పెండ్- రిమూవల్ చేయడం జరిగిందన్నారు. ఒకవైపు యాజమాన్యం మార్చి నుంచి జూన్ నెల వరకు అధిక ఆదాయం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి డిపోలో రోజుకు అదనంగా లక్ష రూపాయలు ఆదాయం తేవాలని నినాదంతో లక్షే లక్ష్యం అనే నినాదం ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగింది. మరో వైపు స్టాక్ సీజన్‌లో కూడా ప్రతీ సర్వీసుకు నగదు ఆదాయం ఇంత తేవాలని టార్గెట్‌ని నిర్దేశించడం జరిగింది. కానీ ప్రభుత్వం మాత్రం మహాలక్ష్మి పథకానికి సంబంధించి ఆర్టీసికి చెల్లించవలసిన నెలకు 350 కోట్ల రూపాయలను సమయానికి చెల్లించకపోవడంతో ఆర్టీసి నష్టాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ నష్టాల నుండి బయటపడటం కోసం ఆర్టీసి అధికారులు కండక్టర్లపై అధిక ఒత్తిడి చేస్తున్నారు. దానిలో భాగంగా నగదు ఆదాయం విషయంలో ప్రతి 15మంది కండక్టర్లకు ఒక మెంటర్ (ఏడీసీ)ని నియమించి ట్రిప్పు ట్రిప్పుకి ఆదాయం ఎంత వచ్చింది. తక్కువ వస్తే ఎందుకు తక్కువ వచ్చింది, ఎక్కువ ఎందుకు రాలేదు? అంటూ ఫోన్ ద్వారా కండక్టర్ డ్రైవర్లపై ఒత్తిడి పెంచడంతో మానసికంగా కృంగిపోతున్నారు. అడిగే నాథుడే లేక అవమానాలను వంటి బిగువున భరిస్తూ డ్యూటీ చేయాలంటే భయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి డిపోలో ప్రతి రోజు సుమారు సగటున 20 మంది కండక్టర్లు 20మంది డ్రైవర్లను అధికారులు బలవంతంగా డబుల్ డ్యూటీలు చేస్తున్నారు. ఈ రోజు డ్యూటి పూర్తికాక ముందే డ్యూటీ మధ్యలోనే డబుల్ డ్యూటీ చేయాలని ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడి తట్టుకోలేక డబుల్ డ్యూటీలతో అలసిపోయి అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై డ్యూటి చేయలేని పరిస్థితుల్లో మెడికల్ సిక్ చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం కల్పించుకొని కార్మికులపై అధిక పనిభారం పడకుండా అధికారులకు తగు సూచనలిస్తూ, ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఈ ప్రభుత్వాన్ని కార్మికులు కోరుతున్నారు.

# స్కానింగ్ సెంటర్లను పరిశీలించిన రాష్ట్ర మానిటరింగ్ బృందం

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశానుసారం హన్మకొండలోని పలు స్కానింగ్ సెంటర్లలో రాష్ట్ర మానిటరింగ్ కమిటీ బృందం డా.జమున దేవి, డా.బిందుశ్రీలు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం నియమాలను పాటిస్తున్న తీరు, అనుమతి పత్రాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యలు చట్టరీత్యా నిషేధమని ఇందుకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాలికల నిష్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తమ యొక్క తనిఖీలోని విషయాలను కమీషనర్ కుటుంబ సంక్షేమ శాఖకి అందజేస్తామన్నారు. స్కానింగ్ వచ్చిన గర్భిణీ స్త్రీలతో వారి సహాయకులతో మాట్లాడి వారు వచ్చిన వివరాలను, రిఫర్ చేసిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిఫర్‌ల స్లిప్‌లోని పూర్తి వివరాలను నింపి ఫామ్ ఎఫ్‌తో పాటు భద్రపరచాలన్నారు. వారితో పిహెచ్ఎస్ మంగమ్మ, డీఈవో సందీప్‌లు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

*పర్వతగిరి,జులై 16, ప్రభాతవార్త*



పర్వతగిరి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. 200 మంది విద్యార్థులకు కేవలం నాలుగు నల్లాలు మాత్రమే ఉండటం చాలా బాధాకరమన్నారు. విద్యార్థులకు పుస్తకాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని విద్యార్థులు వాపోయారు. అదేవిధంగా విద్యార్థులు ఒకే రూములో పడుకుంటూ అందులోనే చదువుకుంటూ ఉన్నప్పటికీ వానవస్తే వలవల గాలి వస్తే గలగల అన్న చందంగా పై నుండి వర్షపు నీరు వచ్చి గోడలు మొత్తం తడుస్తున్నప్పటికీ ఆ గోడలకు కరెంటు వైర్లు కనీసం ప్లాసర్లు వేయకుండా రక్షణ లేకుండా యాధావిధిగా ఇష్టం వచ్చినట్లు విడి పెట్టడం వలన వైర్లు గోడకి తాకి ఆ వర్షపు నీరు వచ్చినప్పుడు కరెంటు షాట్ విద్యార్థులకు కొట్టడం జరుగుతుందని అయినా కూడా ప్రిన్సిపాల్, వార్డెన్ దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. హాస్టల్ చెట్టు ఉన్న చెట్లు చెత్తాచెదారంతో దోమలు వృద్ధి చెందిన అనారోగ్య భారిన పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సతీష్, అఖిల్, నిఖిల్, శివకిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన కోరికలను ప్రభుత్వం అమలు చేయాలి

*పర్వతగిరి, జులై 16, ప్రభాతవార్త*
పర్వతగిరి మండల కేంద్రంలో న్యాయమైన కోరికలను ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల ముదిరాజ్ కులస్తులు స్థానిక అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు నీరటి వెంకన్న, పిట్టల రాజు, గుండా రాకేష్, సూర అశోక్, సూర రమేష్, కొత్తూరు రామ్మోహన్, చిరుత విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# అసమానతల అంతంకై ఐక్యంగా పోరాడాలి

**కులవివక్ష.. పేదరికం ఉన్నంతవరకు రిజర్వేషన్లు ఉండాలి.**

**ఆదిపత్య సంస్కృతిని రూపుమాపాలి.**

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 16, ప్రభాతవార్త :*

కుల వివక్ష అంటరానితనం పేదరిక నిర్మూలన జరిగే వరకు రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగాలని అన్ని రకాల అసమానతలను అంతం చేసే సామాజిక న్యాయ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని దీపా విద్యుత్ భవన్‌లో రెండవ రోజు రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణా తరగతుల్లో ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్రం 74 ఏళ్ల భారత రాజ్యాంగం తర్వాత కూడా కుల వివక్ష అంటరాని తనం చాప కింద నీరుల ప్రవహిస్తుందన్నారు. ఆర్థిక అసమానతలు తొలగిపోకుండా కుల వివక్ష అంటరానితనం రూపు మాపడం సాద్యం కాదన్నారు. భూమి, విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాలలో అట్టడుగు ప్రజలకు అన్ని రకాల అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించాలన్నారు. నేటి పాలకులు ఎన్నికల సందర్భంలో ఇస్తున్న భూటకపు వాగ్దానాలు పేదల బ్రతుకులను సమూలంగా మార్పు చేయలేవన్నారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా భూమి జాతీయకరణ పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా హక్కు కోసం పోరాడాలన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయడానికి బిజెపి పరోక్షంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్లకు కట్టబెడుతూ సామాజిక న్యాయాన్ని సమాది చేస్తుందన్నారు. రాజ్యాంగం రద్దుకు బిజెపి సర్కార్ చేస్తున్న ప్రయత్నాల ప్రమాదం నేటికీ పొంచి ఉందన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లను రక్షించుకోకపోతే దేశంలో మెజారిటీ ప్రజలు అన్ని రకాల అసమానతలు అనుభవించాల్సి వస్తుందన్నారు. విద్యా ఉపాధి అవకాశాలు కల్పించకుండా మతాలు కులాలు దేవుళ్ళు వంటి విషయాలను రాజకీయాలతో ముడిపెట్టి తమ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. మతం పేరుతో ప్రజలకు మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఆధిపత్యం సాంస్కృతిక భావజాలం మెజారిటీ ప్రజలను ఏళ్లతరబడి అనిచివేసిందన్నారు. శ్రమను శ్రమ సంస్కృతిని గౌరవించే సమాజం రావాన్నారు. మతోన్మాద శక్తులు ఆధిపత్య సంస్కృతికి అండగా నిలుస్తున్నాయని వాటిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలన్నారు. కుల నిర్మూలన కోసం కృషి చేయడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. కుల సమస్య దేశం ఏదుర్కొంటున్న కీలక సమస్య అని అది క్యాన్సర్ ఎయిడ్స్ జబ్బులకంటే ప్రమాదకరమైన జబ్బుగా మారిందన్నారు. నేటి చుదువుకున్న విద్యార్ధి యువతరం కులం గోడలను బద్దలు కొట్టి కుల రహిత సమాజం వైపుకు అడుగులు వేయాలన్నారు. బిజెపి 10 ఏళ్ల కాలంలో దళితులపైన దాడులు దౌర్జన్యాలు 300 రెట్లు పెరిగాయి అన్నారు. రాజ్యాంగమే రద్దు చేయడానికి బిజేపీ చేస్తున్న కుట్రలను దేశ ప్రజలు ఎదుర్కొన్నారని చెప్పారు. దేశ సమైక్యత సమగ్రతల కోసం నేటి తరం కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాను చిత్త శుద్ధితో అమలు చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో గతి తార్కిక భౌతిక వాదం అనే అంశంపై సీనియర్ ఉపాధాయయులు విలియం వెంకటేశ్వర్లు క్లాస్ బోధించారు. సాయంత్రం మతోన్మాదం ప్రతిఘటన పద్దతులు అనే అంశంపై ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బండారు రవికుమార్ క్లాస్ బోధించారు. ఈ తరగతులకు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద సంపత్, నందిపాటి మనోహర్, ఆరూరి కుమార్, పల్లెర్ల లలిత డి.రాధాకృష్ణ, టి.సురేష్ దుర్గం, దినకర్ కోట గోపి, డి రామ్మూర్తి, బొట్ల శేఖర్, యం. ప్రకాష్, శరత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, జిల్లా నాయకులు దూడేపాక రాజేందర్, కనకం కావ్యశ్రీ, వర్షం రామ్‌కి, రాంబాబు, శ్రీనివాస్, ముడుసు నారాయణ, గబ్బెట రామ్‌కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా తాడ్వాయి నాయబ్ తహసీల్దార్‌పై కేసు నమోదు చేయాలి

*పర్వతగిరి,జులై 16, ప్రభాతవార్త*



కామారెడ్డి జిల్లా తాడ్వాయి నాయబ్ తహసీల్దార్‌పై కేసు నమోదు చేసి, అతనిపై చర్యలు తీసుకోవాలని పర్వతగిరి తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. తాడ్వాయి తహసీల్దార్ ఆఫీసులో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రశాంత్ ఈ నెల 12న నాయబ్ తమసీల్దార్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారకుడు అయిన నాయబ్ తహసీల్దారుపై కేసు నమోదు చేసి, అతనిపై చర్యలు తీసుకొని ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కశ్న, జూనియర్ అసిస్టెంట్లు శంకర్, సుమతి, రమేష్, నజ్మా, చైత్య, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*చెన్నారావుపేట,జులై 16, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన రైతు సదస్సు వీడియో కాన్ఫరెన్స్‌కి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్‌తో పాటు మండల నాయకులు కలిసి పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్‌లో పండించే పంటలు వరి మొక్కజొన్న పలు రకాల పంటల దిగుబడి రోగ నివారణకు తీసుకునే జాగ్రత్తల నివృత్తి కొరకు రైతు అవగాహన సదస్సులో పాల్గొనడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల ప్రధాన క్యారదర్శి మంచాల సదయ్యా, కూస సుదర్శన్, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, జయేందర్ రెడ్డి, రాదారపు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, రమేష్ నాయక్, నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నాని విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు రక్షణ కవచాల పంపిణీ హర్షణీయం

**-రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మంద యాకయ్య గౌడ్,జోరు వీరయ్య**

*చెన్నారావుపేట,జులై 16, ప్రభాతవార్త*

గీత కార్మికుల కోసం రక్షణ కవచాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయమని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,గౌడ సంఘం జిల్లా నాయకులు జోరు వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గీత కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు చాలా వరకు రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు.కానీ గత ప్రభుత్వం గీత కార్మికులను పట్టించుకోలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులను కాపాడుకోవాలని దృఢ నిశ్చయముతో రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్యా సేఫ్టీ మోకులు అందించడం పట్ల మండలంలోని గీత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.గీత కార్మికులకు అండగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిలకు గీత కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేస్తున్నామన్నారు.

## హత్యకు గురైన గిరిజన కుటుంబానికి అండగా బీఆర్ఎస్

**-పరామర్శించి.. రూ.5లక్షల చెక్కును అందించిన కేటిఆర్**

**-కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్దికి గిరిజనుల కృతజ్ఞతలు**

*చెన్నారావుపేట, జులై 16, ప్రభాతవార్త*

హత్యకు గురైగన గిరిజన కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ మరోసారి అండగా నిలిచింది. మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామానికి చెందిన బానోతు సుగుణ- శ్రీనివాస్ దంపతులు ఈ నెల 11న గూడూరు మండలం గుండెంగకు చెందిన ప్రేమోన్మాది మేకల నాగరాజు అలియాస్ బన్ని చేతులో హత్యకు గురైన విషయం తెలిసిందే. అంతేగాక వారి కుమారుడు మదన్, కూతురు దీపికలు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని కలిగించింది. ఘటన జరిగిన నాటి నుండి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారికి అండగా నిలిచారు. కుటుంబానికి న్యాయం చేయాలంటూ ధర్నా రాస్తారోకో చేయడంతో పాటు కుమారుడు మధన్‌కు అత్యవసర వైద్య చికిత్స అందించి ధైర్యాన్ని కల్పించారు. ఇదే క్రమంలో మరోసారి బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే తోడుగా నిలిచారు.

**-కేటిఆర్ చేతుల మీదుగా చెక్కు పంపిణి....**

కాగా కుటుంబాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే బాధితులను తన సొంత వాహనంలో హైదరాబాద్‌కు తీసుకెళ్లి మాజీ మంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ముందు ఉంచారు. గాయపడిన వారిని పరామర్శించి జరిగిన ఘటన పట్ల విచారణ వ్యక్తం చేశారు. తనవంతు బాధ్యతగా వారి కుటుంబానికి పార్టీ తరుపున రూపాయలు 5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హత్యకు పాల్పడిన నింధితున్ని కఠినంగా శిక్షించాలని కేటిఆర్ అన్నట్లు బిఆర్ఎస్ నాయకుడు బానోతు గణేష్ తెలిపారు. అలాగే గాయపడిన పిల్లల చదువులకు పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కేటిఆర్‌తో పాటు ముందు నుండి అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు వారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లల ప్రాథమిక విద్యకొరకు అంగన్‌వాడీలో చేర్పించాలి

*తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :*



తల్లిదండ్రులు తమ పిల్లల ప్రాథమిక విద్యకోసం అంగన్‌వాడీ సెంటర్‌లో చేర్పించాలని పంచాయతీకార్యదర్శి భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సెక్రటరీ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల చిన్నపిల్లలను అంగన్‌వాడీ సెంటర్లలో చేర్పించాలని, అంగన్‌వాడీలో పౌష్టికాహారం అందించబడుతుందని, పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలో చేర్పించకుండా అంగన్‌వాడీలలో పిల్లలను చేరినపంచాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, సంతోష, ఆయాలు, ఆశా వర్కర్లు తల్లులు పాల్గొన్నారు.

## జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యుదాఘాతంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థికసాయంను జంగిటి విద్యానాథ్ అందచేశారు. నారాయణపూర్ గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందిన జంగిటి స్వామి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయంతోపాటు 50కిలోల బియ్యం అందచేశారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు వీలైనంత త్వరగా విద్యుత్‌కార్యాలయం నుంచి నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పరిదె శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, ఉపాధ్యక్షులు ఉపచారి, రాములు, కరుణాకర్, సిద్దులు పాల్గొన్నారు.